ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 26, ఫిబ్రవరి 2026 16 పేజీలు



# దొంతికుంట నీళ్ళు తోడి పారబోస్తున్నారు

2లో

**ఇది సుప్రీం తీర్పుకు విరుద్ధం**

**సుందరీకరణ పేరుతో సాగునీటి వనరుని ధ్వంసం చేయరాదు.. అనేక రాష్ట్రాల హైకోర్టులూ చెప్పిందిదే**

**ఇరిగేషన్‌కి ఈ మాత్రం తెలియదా**

**సుందరీకరణకు వాటర్ అన్‌లోడ్ చేయల్సిందేనా**

**ట్యాంకు బెడ్ లో నిర్మాణాలు నిషేధమన్న న్యాయస్థానం**

**రింగ్ బండ్‌తో సాగునీటి చెర్వు అదృశ్యం**

**రైతు సంఘాల తీవ్ర ప్రతిఘటన**

**పౌరులకు మినీ ట్యాంక్‌బండ్ కూడా అవసరమే**

బుధవారం నాడు ఆయకట్టు రైతుల నిరసనలతో చెర్వు పరిసరాలు దద్దరిల్లాయి. రైతు సంఘ నాయకులు చెన్నూరి రామకృష్ణ నేతృత్వంలో ఈచర్యని ప్రతిఘటించారు. పట్టణంలో ప్రస్తుతం ఇది ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఓపక్క మున్సిపాలిటీ అభివృద్ధి.,మరో వైపు సాగునీటి చెర్వు విధ్వంసంపై రైతుల ఆగ్రహం. ఈరెండు కోణాలపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం

అశ్వారావుపేటప్రభాతవార్త గడచిన పాతికేళ్ళుగా ప్రతీ దానికీ ఏదో కారణంతో రోజూ వార్తల్లో నలిగే "దొంతికుంట" సాగునీటి చెర్వు వ్యవహారం ఈరోజున మరింత సంక్షోభానికి దారితీసింది. రూ.5కోట్లతో దీన్ని "మినీ ట్యాంక్ బండ్‌గా" అభివృద్ధి చేసి.,చెర్వు చుట్టూ వాకింగ్ ట్రాక్ గట్రా పోసి ఇక్కడో రిక్రియేషన్ సృష్టించేందకు ప్రభుత్వం ఓపక్క చురుగ్గా ఏర్పాట్లు చేస్తుండగా.,

## ఖమ్మం ఆర్డీవో బదిలీ

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ కలెక్టర్ జి నరసింహారావును మెట్‌పల్లి ఆర్డీవోగా బదిలీ చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో మెట్పల్లి ఆర్డీవోగా పని చేస్తున్న ఎం శ్రీనివాస్ ను ఖమ్మం ఆర్డీఒ గా2 బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 16 మంది ఆర్డిఓలను బదిలీ చేశారు.

**నమ్మినట్టేట మునిగిన నిరుపేదలు**

**లక్షల్లో నష్టపోయిన పేదలు**

**లబోదిబోమంటున్న వైనం**

**భూదాన్‌తో వేడెక్కిన జిల్లా రాజకీయం**

**నేడు ఖమ్మానికి రానున్న కేటీఆర్**





# ఈ పాపం ఎవరిది..?

## అధికారులుదా? లేక రాజకీయ బ్రోకర్ల దా....!!

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని వెలుగుమట్ల రెవిన్యూ లో గల సర్వే నెంబర్ 147,148,149 లలోని భూధాన్ (వినోబా నగర్ )లో నిరుపేదల ఇండ్ల కూల్చివేత ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలన అయిన విషయం విధితమే.. అయితే ఈ పాపం వెనక బాధ్యులు ఎవరు ? అనేది చర్చనీయాంశంగా మారింది.. భూదాన్ భూముల్లో నిరుపేదలు గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకొని పక్కాభవనాలు నిర్మిస్తుంటే గత పది సంవత్సరాల నుండి రెవెన్యూ అధికారులు ఏం చేశారనేది సర్వత్ర వినిపిస్తున్న ప్రశ్న... ప్రభుత్వ భూముల్లో గజం స్థలం ఆక్రమించుకుంటే ఆ విషయం తెలియగానే గద్దల్లా వాలే రెవెన్యూ అధికారులు సాక్షాత్తు 30 ఎకరాల బూదాన్ భూముల్లో వందలకొద్దీ ఇండ్ల నిర్మాణం జరుగుతుంటే కండ్లకు గంతలు కట్టుకున్నారా లేక కండ్లుండి కబోదిలా మారారా లేక మామూళ్ల మత్తులో ఊగుతున్నారా ఏమిటి అనేది ప్రతి ఒక్కరిని కదిలిస్తున్న ప్రశ్న...

2లో

## ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అవసరం



2లో

**డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించాలి...**

**ఫిర్యాదు చేసిన బాధితులకు అండగా నిలబడాలి**

**సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్లో బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతీ కేసులో ఖిక్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ఖి ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.

## ఇల్లందులో ఘోర రోడ్డు ప్రమాదం

***ఒకే కుటుంబంలో తీరని విషాదం***

***ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు***

***పెళ్లి వేడుకకు వెళుతుండగా మృత్యువు కబళింపు***

***రెండు బైకులు ఢీకొని కిందపడగా పైనుంచి దూసుకెళ్లిన లారీ***

ఇల్లందు, ప్రభాతవార్త:శుభకార్యానికి వెళ్తున్న ఆ కుటుంబంలో ఒక్కసారిగా చీకట్లు ముసురుకున్నాయి. నవ్వుతూ సాగుతున్న ప్రయాణం మృత్యుమార్గంగా మారింది. ఇల్లందు మండలం సుదిమల్ల స్టేజి సమీపంలోని జగదాంబ గుంపిపు వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.



3లో

# ఈ పాపం ఎవరిది...?

మొదటిపేజీ తరువాయి

అందులోనూ కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో కోట్ల రూపాయల విలువ చేసే భూముల్లో నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. మరి ఆ ప్రాంతానికి విద్యుత్తు లైన్లు ఎలా వచ్చాయి ? విద్యుత్ స్తంభాలు ఎవరు పాతారు? మీటర్లు ఎవరు ఇచ్చారు ?రోడ్లు ఎవరు చేశారు..? రేషన్ కార్డులు ఇచ్చింది ఎవరు ? వారికి ఆధార్ కార్డుల్లో వినోబా నగర్ అని వచ్చేలా చేసింది ఎవరు? వీటన్నిటికీ కారకులు ఎవరు.. ఇప్పుడు దీనికి బలైంది ఎవరు అనేది చర్చించాల్సిన అంశం... రాజకీయ ప్రయోజనాల కోసం, నాయకుల ఆర్థిక ప్రయోజనాల కోసం నిరుపేదల కడుపు కొట్టిన రాజకీయ బ్రోకర్లు ఇప్పుడు ఏమయ్యారు ఎక్కడ ఉన్నారు ? 100 గజాల స్థలానికి లక్షల్లో దండుకున్న నేతలు ఇప్పుడు ఆ పేదలకు ఎందుకు భరోసా ఇవ్వకుండా ముఖం చాటేశారు అంటే ఈ భూములు ఏనాటికైనా ప్రభుత్వ వశం అవుతాయనే విషయం వారికి తెలుసు కనుక వారు అందినకాడికల్లా దండుకొని కోట్ల రూపాయలు వెనకేసుకున్నారు అనేది జగమెరిగిన సత్యం..

### లక్షల్లో నష్టపోయిన పేదలు...

భూదాన్ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న వారిలో అత్యధిక మంది ప్రజలు నిరుపేదలే కావడం విశేషం.. ఎక్కడెక్కడ నుండో వచ్చి ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. రోజువారి కూలి పనులు చేసుకొని బ్రతుకు బ్రతుకుతున్న వారు కొందరైతే మరికొందరు అసంఘటిత రంగ కార్మికులు గా జీవనం కొనసాగిస్తున్నారు. వీరందరూ లక్షల రూపాయలు వెచ్చించి ఇంటి నిర్మాణాలు చేసుకున్నారు కొందరైతే పక్కాభవనాలను నిర్మించారు. దాదాపు రూ. 10 లక్షల నుండి 20 లక్షల వరకు ఉంటుంది. ఇంత పకడ్బందీగా ఇంటి నిర్మాణాలు చేసుకుంటుంటే రెవెన్యూ అధికారులు చూస్తూ ఎందుకు ఊరుకున్నారనేది ఎవరికి అర్థం కాని విషయం. గుడిసెలు వేసుకున్న మొదట్లోనే వాటిని తొలగించినట్లయితే వారికి లక్షల రూపాయల నష్టం వాటిల్లేది కాదని ఆ దృశ్యాలను చూసిన బంధువులు. ఇతరులు పేర్కొంటున్నారు.. ఒకవేళ ఏ రాజకీయ పార్టీ అయితే వారికి పట్టాలు ఇచ్చిందని చెబుతున్నారో ఆ పట్టాలు ఎంతవరకు నిజం అనే విషయంమో రెవిన్యూ అధికారులు తెలియజేయకపోవడం కూడా ఒక కారణంగా పేర్కొంటున్నారు.. ఏది ఏమైనా బ్రోకర్ల మాటలు నమ్మి అధికారుల నిర్లిప్తత కారణంగా నష్టపోయింది మాత్రం నిరుపేదలే.

### భూడాన్ భూముల చుట్టూ బడా బాబుల భూములు..

భూదాన్ భూముల కు నలువైపులా ఖమ్మం నగరానికి చెందిన బడా బాబుల భూములు ఉన్నాయనేది ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం. వారి ప్రోత్బలంతోనే అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అందులో వాస్తవం ఎంత అవాస్తం ఎంత అనేది పరిశీలించాల్సిన అవసరం ఉన్నది. సదరు భూముల యజమానులు కొంతమంది రియల్ వ్యాపారులు జిల్లాకు చెందిన మంత్రుల అనుచరులని వారి కొరకే పోలీస్ రెవిన్యూ అధికారులు హుటాహుటిన నిరుపేదల ఇండ్లను కూల్చివేశారని ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అధికార పార్టీ నాయకులు కొట్టివేస్తున్నారు. వాస్తవంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోర్టు ఆదేశాల మేరకే తాము వ్యవహరించామని ఇందులో ఎలాంటి ఇతరత్రా కోణం లేదని ఆయన స్పష్టం చేశారు. 2014లో భూదాన్ బోర్డు తమకు పట్టాలు ఇచ్చిందని అందుకనే తాము ఇంటి నిర్మాణాలు చేస్తున్నామని నిరుపేదలు పేర్కొంటూ చెబుతూ వచ్చారు. కాగా భూదాన్ చట్టం ప్రకారం సదరు భూములను కొనుగోలు చేయడం కానీ విక్రయించడం కానీ చట్టరీత్యా నేరం అంటే దాదాపు నిరుపేదలకు ప్రభుత్వ భూములు ఏ విధంగా ఇస్తారో అదే మాదిరి నిబంధనలు భూదాన భూములకు కూడా వ్యవహరిస్తాయి. ఇదే క్రమంలో భూదాన్ భూములకు సంబంధించి 32 ఎకరాల భూముల పక్కనే ఖమ్మం నగరానికి చెందిన కొంతమంది వ్యక్తులకు చెందిన భూములు కూడా ఉన్నాయి. అయితే నిరుపేదలు వారి భూముల్లో కూడా గుడిసెలు వేయడం వివాదంగా మారింది..2023 జులై 24న సదరు భూముల్లోని గుడిసెలను తొలగించడానికి రెవెన్యూ అధికారులు, పోలీసులు భారీగా తరలి రావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి..ఆ తర్వాత 2024 ఆగస్టు 27న కూడా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు పోలీసులతో కలిసి ఆ షెడ్లను తొలగించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆ ప్రాంతాల నుండి పేదలను ఖాళీ చేయించలేకపోయారు. ఇదే క్రమంలో అంతకుముందు 2019 లోనే సంబంధిత భూముల్లోని ఆక్రమణలను ఖాళీ చేయాలని ఖమ్మం అర్బన్ తహసీల్దార్ నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసులను ఆధారంగా నిరుపేదలు హైకోర్టును ఆశ్రయించారు కాగా గ గత నెల 17వ తేదీన తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు తాము వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 147 148 149లలో పట్టాలు ఎవరికి ఇవ్వలేదని 10 ఎకరాల భూమిని మాత్రం ఇతర వ్యక్తులకు కేటాయించామని ఆ భూములు మినహా మిగతా భూముల్లోని అక్రమ కట్టడాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించింది. అయితే 2023లో రిట్పిటిషన్ దాఖలు చేసిన తొమ్మిది మంది వ్యక్తులకు సంబంధించిన గృహాలను మాత్రం తొలగించవద్దని భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశించిన నేపథ్యంలో మంగళవారం రెవెన్యూ పోలీస్ అధికారులు సంబంధిత కట్టడాలను కూల్చివేశారు. అయితే ప్రభుత్వం కూల్చివేసిన నిరుపేదలకు మరొక చోట ఇళ్ల స్థలాలు ఇస్తారనేది రెవిన్యూ అధికారులు చెబుతున్న విషయం. ఈ మేరకు సంబంధిత అధికారులు జాబితాను సిద్ధం చేస్తున్నారు.

### నేడు కేటీఆర్ రాక..

భూదాన్ భూముల బాధితులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ గురువారం ఖమ్మం వస్తున్నారు.ఖమ్మం జిల్లా రాజకీయం వేడెక్కింది.

### వెలుగుమట్ల భూదాన్ భూములపై చర్యలు పూర్తిగా చట్టబద్ధం..
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..

రూ. 250 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి రక్షవెలుగుమట్ల గ్రామ సర్వే నం. 147, 148, 149 లోని భూదాన్ భూములపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కూల్చివేతలు, స్వాధీనం చర్యలు పూర్తిగా చట్టబద్ధమైన వని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.31 ఎకరాల 7 గుంటల భూదాన్ భూమి ఆక్రమణలో ఉండగా, సంబంధిత భూమి మొత్తం విలువ సుమారు 250 కోట్లకు పైగా ఉంటుందని, భూదాన్ బోర్డు భూమిని సిసిఎల్ఏ, హై కోర్ట్ ఆదేశాల మేరకు ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవడం ద్వారా భారీ స్థాయిలో ఆస్తిని రక్షించగలిగామని కలెక్టర్ తెలిపారు.ఫిబ్రవరి 24 నాడు నిర్వహించిన కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు దానిని తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూ శాఖ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగు చూశాయని, ఇప్పటికే పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. హైకోర్టు స్టే ఉన్న నిర్మాణాలను మినహాయించి మిగిలిన భూమిని ప్రభుత్వం స్వాధీనం లోకి తీసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిని భవిష్యత్ ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని, ఇండ్లు కోల్పోయిన వారిలో అర్హులైన స్థానిక పేదలకు ప్రభుత్వం తగు విధంగా న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# దొంతికుంట
# నీళ్ళు తోడి పారబోస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

### అడ్డగోలు సాగునీటి అన్‌లోడింగ్ కుదరదు : సుప్రీంకోర్టు

ఈచెర్వుని అభివృద్ధి చేసే నెపంతో నీటిపారుదల అధికారులు భారీ మోటార్ల సాయంతో దొంతికుంట చెర్వులోని "జలసిరులను" బయటకు ఎత్తిపోసేస్తున్నారు. గడచిన రెండు రోజుల్నుంచీ ఈ లిఫ్ట్ నిర్విఘ్నంగా సాగుతున్నది. వర్షాలు పుష్కలంగా ఉన్నందున చెర్వునిండా నీరు కనువిందు చేస్తుండగా.,నిర్దాక్షిణ్యంగా ఆ నిండుట్యాంక్ "అన్‌లోడ్‌చేస్తేనే" తప్ప రింగ్‌బండ్ నిర్మాణానికి వీలు చిక్కదు. అందుకని అమూల్య సంపదని వృధా చేస్తున్నారు. ఈ మాట మాది కాదు. రైతు సంఘాలది. తాజా పర్యవసానాలపై అసలు చట్టాలు ఏం చెబుతున్నాయో పరిశీలిద్దాం. పట్టణీకరణ లేదా సివిల్ డెవలెప్‌మెంట్ వంకతో సాగునీటి చెర్వులను ధ్వంసం చేయకూడదని భారత అత్యున్నత న్యాయస్థానం నొక్కి వక్కాణించింది. "తిరుపతి వర్సెస్ స్టేటాఫ్ ఆంధ్రప్రదేశ్" కేసుకు సబంధించిన అప్పీల్లో 2006 లో సుప్రీం ఈ తీర్పు చెప్పడం గమనార్హం. స్థూలంగా ఇందులోని అంశాలేమంటే పట్టణీకరణ మాటున సాగునీటి చెర్వుల విధ్వంసాన్ని అనుమతించరాదని, భారత రాజ్యాంగంలోని 21 వ అధికరణ ద్వారా చెర్వుల నిర్వహణ ఆరోగ్యకర పర్యావరణానికి మాత్రమే అనుకూలంగా ఉండాలని బల్లగుద్ది చెప్పారు. అలానే రిట్‌పిటిషన్ నెంబర్: 40329/2016 ద్వారా మద్రాస్ హైకోర్టు ఇలా వ్యాఖ్యానించింది. అభివృద్ధి మాటున సహజసిద్ధ సాగునీటి వనరుని ధ్వంసం చేయడం నేరమన్నారు. అంతేకాదు ఇంకో అడుగుముందుకేసి.," అడ్డగోలుగా రిజర్వాయర్‌నుంచి నీటిని వ్యవసాయేతర అవసరాలకు అన్‌లోడ్ చేయడం.,పారే నీటికి అడ్డుకట్ట వేయడం చట్టవిరుద్ధమని" చెప్పిందా తీర్పు. అదే విధంగా "వాటర్ యూసర్స్ అసోసియేషన్ వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో" 2002 లో ఉమ్మడి హైకోర్టు ఇచ్చిన తీర్పులో మరో కోణాన్ని ఆవిష్కరించారు. ట్యాంక్‌బెడ్ ఏరియాలో ఏవిధమైన శాశ్వత నిర్మాణాలూ (సస్టెయినబుల్ డెవలెప్‌మెంట్) చేయకూడదని స్పష్టం చేస్తూ., దీనివల్ల ఆ సాగునీటి వనరు పూర్తిగా నాశనమై ఎకొలాజికల్ ఇన్‌బ్యాలెన్సింగ్‌కి దారిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. టికె షణ్ముగం వర్సెస్ స్టేటాఫ్ తమిళనాడు కేసులో మద్రాస్ హైకోర్టు2015 లోనూ ఇలాంటి తీర్పే ఇచ్చింది. సహజ సిద్ధ సాగునీటి వనరుల విషయంలో అక్కడ ప్రత్యేకంగా నిషేధాజ్ఞ ఏదీ అధికారికంగా లేకున్నా దాన్ని ప్రొహిబిటెడ్ ఏరియాగానే వర్గీకరించి దురాక్రమణల నుంచి రక్షించాలని పేర్కొన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల అత్యున్నత న్యాయస్థానాలన్నీ ఇదే చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో దొంతికుంట చెర్వు అన్‌లోడ్ అనేది ఏమేరకు చట్టబద్ధమో స్థానిక ఇరిగేషన్ అధికారులే శెలవివ్వాలి.

### ఇది రైతుకి వెన్నుపోటు : రైతు సంఘ నాయకులు చెన్నూరి

తాజా అన్‌లోడింగ్ నేపథ్యంలో రైతు సంఘ నాయకుడు చెన్నూరి రామకృష్ణ తన నిరసనని వ్యక్తం చేశారు. ప్రతీ నీటిచుక్కనీ ఒడిసి పట్టమని ఇదే సాగునీటి రంగ నిపుణులు పదే పదే ప్రచారం చేస్తుంటే.,చేతినిండుగా ఉన్న జలసంపదని ఇలా వృధా చేయడం రైతుకి వెన్నుపోటు పొడవడమేనని దుయ్యబట్టారు. 80 ఎకరాలకు పైగా సస్యశ్యామలం చేసే ఇంతటి మహత్తర జలనిధి చుట్టూ రింగ్‌బండ్ వేసేస్తే ఇక భవిష్యత్తులో ఇది సాగునీటి చెర్వుగా ఎందుకు పనికివస్తుందని నిలదీశారు. అందువల్ల ఈ విధ్వంసాన్ని ఆపాలని అదేసమయంలో చెర్వు చుట్టూ సుందరీకరణకు ఏదేని ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని, తాము అభివృద్ధికి వ్యతిరేకులం మాత్రం కాదని ఆయన గట్టిగా చెప్పారు. కాలువల ఆక్రమణలు, అడ్డగోలు అన్‌లోడింగ్, ఎఫ్‌టిఎల్ నిర్ధారణ, వంటి కీలక అంశాల్లో అవసరం మేరకు హైకోర్టుని సయితం ఆశ్రయిస్తామని ఆయన వెల్లడించారు. అదే విధంగా ఆయకట్టు రైతాంగం ఊడా నర్సయ్య, శెట్టిపల్లి సూర్యనారాయణ, డోన్ సత్యనారాయణ, నూనె హనుమంతరావు తదితర ప్రముఖులంతా ఆ అన్‌లోడింగ్‌ని ఆపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

### మినీ ట్యాంక్‌బండ్ అనివార్యం

ఇదిలా ఉంటే మరోవైపు దొంతికుంట సుందరీకరణను అడ్డుకోవద్దని మున్సిపాలిటీలోని అనేకమంది పౌరులు కోరుతున్నారు. ఉదయం వేళల్లో వాకింగ్ అలానే సాయంత్రం కుటుంబాలతో కలిసి కాసేపు సేదతీరడానికి పట్టణంలో ఇదొక్కప్రదేశమే అందుబాటులో ఉన్నందున ఎలాగైనా సరే పనులను ముందుకు తీసుకువెళ్ళాలనేది వారి కాంక్ష.



## ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అవసరం...

### డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించాలి...
### ఫిర్యాదు చేసిన బాధితులకు అండగా నిలబడాలి
### కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి
### నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్లో బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతీ కేసులో ఖక్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ఖ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖఅరైవ్అలైవ్2026ఖ రెండో విడతలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకే కుటుంబంలో తీరని విషాదం**

**ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

**పెళ్లి వేడుకకు వెళుతుండగామృత్యువు కబళింపు**

**రెండు బైకులు ఢీకొని కిందపడగా పైనుంచి దూసుకెళ్లిన లారీ**

ఇల్లందు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:





శుభకార్యానికి వెళ్తున్న ఆ కుటుంబంలో ఒక్కసారిగా చీకట్లు ముసురుకున్నాయి. నవ్వుతూ సాగుతున్న ప్రయాణం మృత్యుమార్గంగా మారింది. ఇల్లందు మండలం సుదిమల్ల స్టేజి సమీపంలోని జగదాంబ గుంవిపు వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిందిలా.. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఇల్లందు మండలం కొల్లాపురం గ్రామానికి చెందిన పాయం సురేశ్, పాయం చిన్ని, పాయం ధనలక్షి ్మ (45), జయశ్రీ (13) ఒకే కుటుంబ సభ్యులు. వీరంతా కలిసి బుధవారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలపై ఒక వివాహ వేడుకకు హాజరయ్యేందుకు బయలుదేరారు. జగదాంబ గుంవిపు వద్దకు చేరుకోగానే, అనుకోని విధంగా ఈ రెండు బైకులు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. దీంతో బైకులపై ఉన్న నలుగురు నియంత్రణ కోల్పోయి రోడ్డుపై పడిపోయారు. దురదృష్టవశాత్తు అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఒక లారీ, రోడ్డుపై పడిన వారిపై నుండి దూసుకెళ్లింది. ఘటనా స్థలంలోనే ఇద్దరి మృతిఈ భీకర ప్రమాదంలో పాయం ధనలక్షి ్మ (45), జయశ్రీ (13) శరీరాలపై నుంచి లారీ చక్రాలు వెళ్లడంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. రోడ్డుపై రక్తం ఏరులై పారడంతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది. మిగిలిన ఇద్దరు తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి విలవిల్లాడారు. పోలీసుల సత్వర స్పందసమాచారం అందుకున్న వెంటనే ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండటంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంబులెన్సులు అందుబాటులో ఉన్న ఆటోల ద్వారా వారిని వెంటనే ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## సర్పంచ్ తేళ్ళూరి స్రవంతిని సన్మానించిన కుటుంబ సభ్యులు

వైరా టౌన్ ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



కొనిజర్ల మండల పరిధిలోని కొండ వనమాల గ్రామ సర్పంచిగా ఇటీవల ఎన్నికైన తేల్లూరి స్రవంతిని ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు వైరాలోని నందిగామ యలమంద స్వగృహంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. విద్యావంతురాలైన తేల్లూరి స్రవంతి సర్పంచ్ గా ఎన్నిక కావటం గర్వంగా ఉందని. గ్రామానికి మంచి పరిపాలన అందించాలని. మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని వారు ఆకాంక్షి ంచారు.. ఈ కార్యక్రమంలో నందిగామ ఎలమంద అన్నమ్మ దంపతులు, పాస్టర్ తేళ్ళూరి ప్రసాద్, మేరీ రత్నకుమారి, వేల్పుల రాజారావు, భవాని, నందిగామ మనోహర్, నందిగామ కిరణ్ కుమార్, నందిగామ ప్రేమ్ కుమార్, దయామని, నాగలక్షి ్మ, కళ్యాణి, కారుమంచి సుదర్శనం, విక్టోరియా, కారుమంచి నీలమ్మ, బాలమర్తి నగేష్, ధనలక్షి ్మ, కోటా రమా, దోర్నాల బాబు విజయలక్షి ్మ, తెల్లూరి ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

# నెమలిపురిలో గ్యాస్ సిలిండర్ లీక్

**దగ్ధమైన వస్తు వంట సామాగ్రి**

**భారీ నష్టం**

**సంఘటన స్థలాన్ని సందర్శించిన రెవిన్యూ అధికారులు**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, జగన్నాథరెడ్డి**

కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



గ్యాస్ సిలిండర్ లీక్ తో అగ్ని ప్రమాదం సంభవించిన సంఘటన కామేపల్లి మం డలం నెమలిపురి తండాలో బుధవారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించి న వివరములు బాధిత కుటుంబీకులు, స్థానికులు, రెవెన్యూ, పంచాయతీ అధి కారుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ధారావత్ మంగి నివాస గృహంలో గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో ఒక్కసారి గా మంటలు చెలరేగి ఇల్లంతా వ్యాపించా యి. దీంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో నివాసగృహం, వస్తు వంట సామాగ్రి, నగదు దగ్ధం కావడంతో భారీ నష్టం వాటిల్లింది. ప్రమాద సమాచారాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న తెలంగా ణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, స్థానిక సర్పంచ్ బలరాం హుటాహుటిన అక్కడికి చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్ని మాపక అధికారులు మంటలను అదుపు చేశారు. పెను ప్రమాదాన్ని తప్పించడం లో, బాధిత కుటుంబీకుల తో పాటు గ్రామస్తులను అప్రమత్తం చేసి భారీ అగ్ని ప్రమాదం జరగకుండా అన్ని చర్యలను తీసుకున్నారు. ప్రమాదం నుండి వారిని సురక్షి తంగా పంపించారు. బాధిత కుటుం బ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వ పరంగా బాధిత కు టుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. కాగా తాసిల్దార్ సిహె చ్ సుధాకర్ ఆదేశాల మేరకు సంఘటన స్థలాన్ని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజయ భాస్కర్, జిపిఓ కోటేశ్వరరావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజేందర్ తదితరులు సందర్శించి పంచినామా నిర్వహించారు. ప్రమాద సంఘటనపై నివేదికను తాసిల్దార్ సుధాకర్ కు వారు అందజేశారు.

## మీ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పాత లింగాల స్టేజి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అందుబా టులో ఏర్పాటుచేసిన మీ సేవా కేంద్రం సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి కోరారు. కేంద్రం ప్రారంభానికి విచ్చేసిన గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి లను మీసేవ కేంద్రం నిర్వాహకురాలు కౌసల్య శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాత లింగాల, కొత్త లింగాల, నెమలిపురి, గోవింద్రాల, రాయి గూడెం, పొన్నెకల్లు సర్పంచులు కిన్నెర సుజాత, ఇట్టా శ్రీనివాసరావు, కమలా దేవయ్య, రమ, బల రాం, గుగులోత్ భూమిక, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ డి ఎస్, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి,



నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, గంగారపు సత్యనారాయణ తదితరులు పా ల్గొన్నారు.

# పొన్నెకల్లులో టీబీ వైద్య శిబిరం

**95 మందికి తెమడ పరీక్షలు**

కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాత వార్త :

కామేపల్లి మండలం పొన్నెకల్ గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తెమడ, మొబైల్ ఎక్రే యూనిట్ ద్వారా తక్షణమే ఫలితాలు వచ్చే విధముగా టిబి బుధవారం నిర్వహించారు. జిల్లా క్షయ నివారణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి. సుబ్బారావు యూనిట్ ను ప్రారంభించారు. రెండు వారాలకు మించిన జ్వరము, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, ఎప్పటికీ నీరసం అలసటగా ఉండడం, రాత్రి సమయంలో జ్వరం రా వడం, తెమడ తో పాటు రక్తము చారలు పడడం టీబీ వ్యాధి లక్షణాలు అన్నారు. అట్టి లక్షణాల గల వారికి తెమడ పరీక్ష, ఛాతి ఎక్రే తీయడం వలన వారిలో ఏదైనా పాజిటివ్ వస్తే వాళ్లకు ఆరు నెలల వరకు మందులు ఉచితముగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున వారికి పోషకాహారం కొరకు డబ్బులను వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుం దన్నారు. ఈ శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కామేపల్లి డాక్టర్ శిరీష, సర్పంచ్ గుగులోత్ భూమిక, ఉప సర్పంచ్ వసంతరావు, వివోఏ సబిత, హెచ్ ఈ ఓ కె. వెంకటే శ్వర్లు, సుకన్య, హెల్త్ సూపర్వై జర్ నరేంద్ర నాయక్, టిబి సూపర్వైజర్ విజయ కుమారి, హెల్త్ అసిస్టెంట్ ఎస్. శ్రీనివాస్ ఏఎన్ఎం లు తులసి, రూపమ్మ, జిల్లా క్షయ నివారణ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోంపల్లి గ్రామ పంచాయితీలో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీడీవో

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** సోంపల్లి గ్రామ పంచాయితీలో ఎంపీడీవో జములారెడ్డి బుధవారం పర్యటించారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామ పంచాయితీలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయితీ కార్యాలయం భవనం, ఇందిరమ్మ ఇళ్లు, కోళ్ల షెడ్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయితీ భవనం త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయితీ భవనం పూర్తి అయితే గ్రామ ప్రజలకు ఒకే చోట పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని, అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. నిర్మాణంలో నాణ్యత, పారదర్శకతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని లబ్దిదారులకు, అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని పటిష్టమైన గృహాలను నిర్మించుకోవాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద నిర్మాణంలో ఉన్న కోళ్ల షెడ్ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు లబ్దిదారుడు బర్ల వెంకటేశ్వర్లును అడిగి



తెలుసుకున్నారు. కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి లక్షీ ్మ, ఉప సర్పంచ్ పండగ సౌజన్య, మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, పంచాయితీ కార్యదర్శి భూక్య వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పండగ వెంకటేశ్వర్లు, గాదె నర్సిరెడ్డి, వార్డు సభ్యులు కనుకు మోహన్రావు, కణితి తిరుపతి, సోడే ఆదిలక్షి ్మ, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామంలోనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జై శ్రీ సీతారామ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు తెల్లం హరికృష్ణ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులను విద్యార్థులకు అందించారు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్న సందర్భంగా పర్ణశాల జిల్లా పరిషత్ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం బుధవారం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీని అందించి తెల్లం హరికృష్ణ మాట్లాడుతూ పరీక్షలు అంటే భయాన్ని విడనాడాలని పరీక్ష సమయంలో ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని పదో తరగతి పరీక్షలు మంచిగా వ్రాసి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు ఉప



సర్పంచ్ వాగే శ్రీధర్ ఆకుల లక్షీ ్మపతి ముక్కెర రాంబాబు ద్రాక్షాయని పలువురు వార్డు మెంబర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి ప్రథమ సంవత్సరం పరీక్షలకు 215 మంది విద్యార్థులు ఉండగా 195 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని 20 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్ కృష్ణవేణి తెలిపారు.



# తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఉపాధ్యాయుల ప్రదర్శన

**- బెంగళూరులో జరిగిన ప్రదర్శనలో ఆకట్టుకున్న దుమ్ముగూడెం ఉపాధ్యాయుని ప్రదర్శన**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** సౌత్ ఇండియాలో అత్యంత ప్రాముఖ్యత



కలిగినటువంటి రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ సౌత్ ఇండియా జ్ఞాన భారతి క్యాంపస్ బెంగళూరు నందు 2025 26 సంవత్సరమునకు గాను జరిగినటువంటి ప్రైమరీ స్కూల్ టీచర్స్ ఇంగ్లీష్ ట్రైనింగ్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి శిక్షణకు వెళ్లిన ఉపాధ్యాయుల ప్రదర్శన పలువురుని ఆకట్టుకుంది అందులో దుమ్ముగూడెం మండల పెద్దపాడు ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం పలువురుని ఆకట్టుకున్నాయి దక్షి ణాది రాష్ట్రాల నుండి శిక్షణకు వెళ్లిన మూడవ బ్యాచ్ కు చెందిన పలువురు ఉపాధ్యాయులు ట్రైనింగ్ లో భాగంగా వివిధరీజినల్ కాంట్రిబ్యూషన్ సాంస్కృతి సాంప్రదాయాల ప్రదర్శనలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్రం ఉపాధ్యాయులు వివిధ జిల్లాలనుంచి వెళ్లిన వారందరూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది అందులో ముఖ్యంగా తెలంగాణ యొక్క ముఖ్యమైన పండుగ బతుకమ్మ పండుగపై అలాగే రుద్రమదేవి ఏకపాత్రాభినయం సమ్మక్క సారక్క జాతరపై ప్రదర్శన మహాభారతం కు సంబంధించినటువంటి కౌరవులు



పాండవుపురాణ గాధలు(హాస్య భరితమైనటువంటి) ప్రదర్శించారుఈ స్కిట్ లో శకుని పాత్రను దుమ్ముగూడెం మండల ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ పోషించారు భద్రాచలానికి సంబంధించినటువటి దక్షి ణ అయోధ్య అయిన భద్రాచలం రాములవారికి సంబంధించిన క్షేత్ర విశేషాలను తెలిపే పాటను ప్రదర్శించి ఉపాధ్యాయులు అందరితో కలిపి అక్కడ శ్రీ సీతారాముల వారి చరిత్రపై ప్రదర్శించారు అందరి బంధువయ అనే పాటను ఈ పాటలో భాగంగా సదరు ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ హనుమంతునివేషంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ సౌత్ ఇండియా డైరెక్టర్ సి ప్రియన్ మంథారో అకాడమిక్ హెడ్ అండ్ తెలంగాణ ఇంచార్జి రవి నారాయణ చక్ర కుడిఅండ్ కోర్సు డైరెక్టర్. హితేష్ సి భగత్ అండ్ ప్రొఫెసర్స్ పూజ గిరి, ఉస్మా ఎస్ రాహేల్ సుమన్ బండి తదితరులు మోహన్ కుమార్ ను అభినందించారు30 డేస్ సర్టిఫికెట్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రైమరీ స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు సౌత్ ఇండియాలో అత్యంత ప్రాముఖ్యత ప్రాధాన్యత కలిగినటువంటి ఇన్ సర్వీస్ టీచర్స్ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్ గా పేరు గాంచింది సౌత్ ఇండియాలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాలకు సంబంధించినటువంటి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయులకు 30 రోజుల రెసిడెన్షియల్ ఇంగ్లీష్ ట్రైనింగ్ లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.




# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం బుధవారం నేత్రానంత పర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యా న్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ముఖ్య అర్చకులు విష్ణువర్ధన్ ఆచార్యులు శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగ ళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగి సింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపో యారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలను, అక్షింతలు పంపిణీ చేశారు.



---

# భద్రాద్రి రామయ్యకు భారీగా విరాళాలు...

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారం భారీగా విరాళాలు సమకూరాయి. ముందుగా స్వామివారి దర్శనార్థం విచ్చేసిన హైదరాబాద్ కు చెందిన ముప్పాల భవాని ప్రసాద్, ముప్పాల యుగంధర్ లు ఈ సంవత్సరం జరిగే శ్రీరామనవమి కళ్యాణంలో వినియోగించే ముత్యాల తలంబ్రాలు కొరకు రూ. 4 లక్షలను అందజేశారు. అనంతరం హైదరాబాద్కు చెందిన చిలకమర్రి రుక్మిణి చారి కుటుంబ సభ్యులు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన దానం నిమిత్తం రూ. 2.5 లక్షలను దేవస్థానం కార్యనిర్వహణాధికారికే. దామోదర్ రావు కు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు విరాళాలు సమర్పించిన వారికి దర్శనం ఏర్పాట్లు గావించారు.



## అట్టహాసంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థుల వీడ్కోలు వేడుక

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ కాలనీ టెన్త్ క్లాస్ విద్యార్థుల వీడ్కోలు వేడుక అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ హాజరయ్యారు. ఈ వేడుకలో డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఉన్నతిలో తల్లిదం డులు, గురువుల పాత్ర చాలా గొప్పదని తెలియజేస్తూ వారిని నిత్యం గౌరవించాలంటూ చదువుతోపాటు ఆటల మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఆకాంక్షి ంచారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. 10వ తరగతి విద్యార్థులకు"వీడ్కోలు"ను అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ ప్రతి విద్యార్థి సోషల్ మీడియాకు దూరంగా ఉండి పుస్తకపఠనాన్ని అలవాటు చేసుకుని జ్ఞానాన్ని పొందాలని




తెలియజేశారు. స్కూల్ డైరెక్టర్ కొండా కష్ణవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని, తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని చెప్పారు. ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మీ భద్రతే మా లక్ష్యం : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** మీ భద్రత మా లక్ష ్యం అని,భద్రత ప్రమాణాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షి తంగా గమ్యం చేరడమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ ఆలైవ్" రెండోవ విడత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ కళ్యాణ మండపంలో బుధవారం ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ హాజరై రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారు.నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షి ంచవచ్చని అన్నారు. నిర్లక్ ్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమన్నారు. "సురక్షి త ప్రయాణం – సంతోషకర గమ్యం" అనే లక్ష ్యంతో అందరూ కలిసి




పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక ్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. "అరైవ్ అలైవ్" ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ ్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అప్పలనాయుడు, ఎస్సై లు పాల్గొన్నారు.

## భూదాన్ భూముల్లో అక్రమ వసూళ్లకు పాల్పడిన నిందితుల అరెస్ట్

**- ఖానాపురం హవేలీ సిఐ భాను ప్రకాష్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్ మరియు ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ సీఐ భాను ప్రకాష్ పర్యటనలో తెలిపారు. నిందితులు

1. తల్లూరి కృష్ణ నివాసం: వినోబా నవోదయ కాలనీ, ఈనాడు కార్యాలయం సమీపంలో, ఖమ్మం.
2. మంకిడి లింగ రాజు అలియాస్ లింగయ్య నివాసం: వినోబా నవోదయ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం.
3. ముదిగ రాములు నివాసం: ములగూడెం గ్రామం, ఖమ్మం అర్బన్ మండలం.

గ్యాంగ్‌గా ఏర్పడి, తాము ఓపీడీఆర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారం చేసి, అమాయక ప్రజలను ప్రేరేపించి భూదాన్ భూముల్లో గృహ స్థలాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పి ఒక్కొక్కరి వద్ద రూ. 40,000/ నుండి రూ. 1,00,000/ వరకు వసూలు చేశారు. తదనంతరం భూదాన్ భూములు, ప్రభుత్వ భూములు మరియు ప్రైవేట్ పట్టా భూములను అక్రమంగా ఆక్రమించి షెడ్లు నిర్మించారు. ఆ భూములను మరికొంతమంది అమాయకులకు అమ్మకానికి చూపించి మోసం చేశారు. ఈ చర్యల వల్ల అనేక మంది బాధితులు మోసపోయారు.అలాగే 07.02.2026 నాడు, నిందితులు మరియు ఇతర భూదాన్ కాలనీ సభ్యులు వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని కంపార్ట్‌మెంట్ నెం. 40 అటవీ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, అటవీ శాఖ అధికారులు సరిహద్దు చైన్‌లింక్ ఫెన్సింగ్ పనులు నిర్వహిస్తున్న సమయంలో వారి విధి నిర్వహణకు అడ్డంకులు కల్పించి, వారిపై దాడి చేశారు. నిందితులు గృహ స్థలాలు ఇస్తామని చెప్పి అమాయక ప్రజల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసినట్లు తేలింది. ఇట్టి కేసులో దర్యాప్తు కొనసాగుతోందని .ఈ కేసులో ఎవరైనా బాధితులు మోస పోయినట్లాయితే ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## ప్రశాంతత వాతావరణంలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించిన పోలీసులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు అత్యంత ఉత్సాహంగా, ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉదయం నుండే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు, మండలాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, మొదటి సంవత్సరం పరీక్షల రాసేందుకు ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థులను ఫ్లయింగ్ స్క్వాడ్, క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన కేజీబీవీ, బీసీ



వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, కు చెందిన విద్యార్థులను, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల్లో పరీక్ష కేంద్రానికి తీసుకుని వచ్చారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, మినరల్ వాటర్, పరీక్ష కేంద్రం వద్ద ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై శివరామకృష్ణ పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించారు. మొదటిరోజు 278 విద్యార్థులకు గాను, 268 మంది విద్యార్థులు హాజరయ్యారని. పదిమంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్షల సిఎస్ వి కవిత, డిఒ బి శ్రీనివాసరావు తెలిపారు.

## డిఫాల్ట్ రైస్ మిల్లులపై క్రిమినల్ కేసుల నమోదు

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం కస్టమ్ మిల్లింగ్ (సిఎంఆర్)లో ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించి, ప్రభుత్వానికి చెల్లించాల్సి న బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ చేసిన రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ సిల్కీ సార్టెక్స్ రైస్ మిల్ యాజమాన్యం 2021-22 ఖరీఫ్, 2022-23 ఖరీఫ్, రబీ, 2023-24 ఖరీఫ్ సీజన్లలో ప్రభుత్వానికి బియ్యం అందజేయడంలో విఫలమై 9.49 కోట్ల రూపాయలు అసలు బకాయి కలిగి ఉండగా, పెనాల్టీలతో కలిపి 13.84 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు మేనేజింగ్ భాగస్వామి కన్నేటి జ్యోతి, భాగస్వామి మామిడాల మానసపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 129/2026 నమోదు చేయబడిందని అన్నారు.అలాగే నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్ 2022-23 ఖరీఫ్, రబీ సీజన్లలో 7.59 కోట్లు అసలు బకాయి కలిగి ఉండగా, పెనాల్టీలతో కలిపి 10.88 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు యజమాని మేకల రామారావుపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 47/2026 నమోదు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ ధాన్యం, నిధుల పరిరక్షణలో రాజీ పడబోమని, డిఫాల్ట్ చేసే మిల్లర్ల పై చట్టపరమైన కఠిన చర్యలు కొనసాగుతాయని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. బకాయిల వసూలు చర్యలు వేగవంతం చేయడంతో పాటు సంబంధిత శాఖల ద్వారా తదుపరి విచారణ కొనసాగుతున్నదని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయూ జర్నలిస్టు యూనియన్ హర్షం

**- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**ప్రభాతవార్త,ఖమ్మం టౌన్:**

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా కే శ్రీనివాస్ రెడ్డిని మరో రెండు సంవత్సరాల కాలం పాటు పదవిలో కొనసాగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టి యు డబ్ల్యూ జె ఐజే యూ జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. మీడియా అకాడమీ చైర్మన్గా శ్రీనివాస్ రెడ్డి సేవలు జర్నలిస్టు సమాజానికి, ప్రభుత్వానికి ఎంతో అవసరమని జిల్లా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శి మైస పాపారావు పేర్కొన్నారు. పదవీ కాలం పొడగింపు పట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా యూనియన్ మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్, మహేందర్, జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, ఖమ్మం సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధనా చారి, ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, శీలం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గుండెపుడిలో శిథిలమైన పశువుల ఆసుపత్రి భవనం పరిశీలన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:** మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన పశువుల ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరింది. భవనం పూర్తిగా దెబ్బ తినడంతో ఎప్పుడు కూలుతుందో అని ప్రజలు భయపడుతున్నారు. ఈ మేరకు జూలూరుపాడు పశుసంవర్ధక శాఖ ప్రధాన వైద్యులు డాక్టర్ సాయిరాం సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దుద్దుకూరు సుమంత్ కలిసి శిథిల దశలో ఉన్న పశువుల ఆసుపత్రి భవనాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి సాయిరాం సందీప్ మాట్లాడుతూ ఆసుపత్రి భవనం వినియోగించడానికి అనుకూలంగా లేదనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ విషయాన్ని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాసు నాయక్ దృష్టికి కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరు సుమంత్ ఫోన్ ద్వారా వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ సభ్యులు కళ్యాణపు నరేష్, వార్డు సభ్యులు తూము కోటయ్య, భూక్యా నర్సింహారావు, పొనుగుపాటి సుధీర్, పునాటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ అధికారికి బంజారాలు అండగా ఉంటాం...

– బంజారా బిడ్డపై ఏపీ ప్రభుత్వం కక్షసాధింపు హేయకరం

– అక్రమ కేసులు ఎత్తివేసేంతవరకు పోరాటం చేస్తాం

– విలేకరుల సమావేశంలో బంజారా సంఘాల జేఏసీ నాయకులు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

గిరిజన ఐపీఎస్ అధికారి అయిన సునీల్ నాయక్‌పై ఏపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగడం హేయమైన చర్య అని, ఆయనకు ఎలాంటి హాని తలపెట్టాలని చూసినా చూస్తూ ఊరుకునేది లేదని బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీలో పనిచేసిన ఐపీఎస్ అధికారి అయిన సునీల్ నాయక్‌పై ప్రస్తుత ఏపీ ప్రభుత్వం అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును గత ప్రభుత్వ హయాంలో అరెస్టు చేసిన విషయంలో ఎలాంటి సంబంధం లేని సునీల్ నాయక్‌ను ప్రస్తుత ప్రభుత్వం ఇరికించే ప్రయత్నం చేస్తుందన్నారు. 2021లో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి 2024లో నమోదైన ఎఫ్ఐఆర్‌లోనూ సునీల్ నాయక్ పేరు ప్రస్తావన లేదన్నారు. అయినప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగానే కూటమి ప్రభుత్వం సునీల్ నాయక్‌పై ఆరోపణలు చేస్తోందన్నారు. తాము చెప్పినట్లు వినకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని డిప్యూటీ స్పీకర్



స్థాయిలో ఉన్న రఘురామ కృష్ణరాజు బెదిరించారని సునీల్ నాయక్ చెప్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో పనిచేస్తున్న సునీల్ నాయక్‌ను ఎలాంటి వారెంట్ లేకుండా అరెస్టు చేసేందుకు ఏపీ నుంచి పోలీసులు వెళ్లడం, అక్కడ బీతావహ వాతావరణాన్ని సృష్టించడం నీచమైన చర్యగా పరిగణిస్తామన్నారు. చివరకు పాట్నా కోర్టు సైతం సునీల్ నాయక్‌ను అరెస్టు చేయడానికి ఎలాంటి వారెంట్ ఇవ్వమని తేల్చి చెప్పడం ప్రాథమిక విజయంగా అభివర్ణించారు. రఘురామ కృష్ణరాజు కాల్ డేటాను బయటకు తీసి ఆయన పాల్పడిన అక్రమాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఒక ఎస్టీ వర్గానికి చెందిన ఐపీఎస్ అధికారిపై ఏపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడటాన్ని యావత్ బంజారా సామాజిక వర్గం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయనకు న్యాయం జరిగేంతవరకు తాము పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శులు ధరావత్ కాన్షీరామ్, గుగులోత్ కేశవ్, గణేష్ మహరాజ్, ట్రెజరర్ బానోత్ రమేష్ నాయక్, జేఏసీ కో-కన్వీనర్లు గుగులోత్ భద్రు, ధరావత్ కృష్ణ, లావుడ్య హన్మంతు, జాటోత్ భరత్, గుగులోత్ ప్రసాద్, ధరావత్ నర్సింహాలు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా లీగ్స్‌లో 2వ విజయం కైవసం చేసుకున్న సింగరేణి జట్టు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

కోల్ ఇండియా లెవెల్ లో జరుగుతున్న "కంపెనీ క్రికెట్ టోర్నమెంట్ 2026"లో సింగరేణి జట్టు వరుస విజయాలను కైవసం చేసుకుంటుంది. రాంచీలోని మెకాన్ స్టేడియంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్లో బుధవారం సింగరేణి (ఎస్.సీ.సీ.ఎల్)జట్టు సెంట్రల్ కోల్ లిమిటెడ్ (సీఐఎల్)జట్టు 2వ లీగ్ మ్యాచ్ లో తలపడ్డాయి. 20 ఓవర్ల ఈ మ్యాచ్లో ఇరుజట్లు హోరాహోరీగా తలపడగా మొదటి ఇన్నింగ్స్ లో సిఐఎల్ జట్టు 8 వికెట్ల నష్టానికి 140 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. రెండవ ఇన్నింగ్స్ లో చేజింగ్కి దిగిన సింగరేణి జట్టు 19.5 ఓవర్లలో విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్ లో కీలకంగా బ్యాటింగ్ చేసిన శశివంత్ రెడ్డి 35 బంతుల్లో 45 పరుగులు సాధించి మానాబ్ది మ్యాచ్ గా నిలిచాడు. కాగా టీం కెప్టెన్ నాగమోహన్ 24 బంతుల్లో రెండు సిక్స్ లు, ఒక బౌండరీ తో 29 పరుగులు సాధించగా, శశికాంత్ 20 బంతుల్లో 18 పరుగులు, సాయి రాకేష్ కీలకంగా చివరి దశలో 9 బంతుల్లో ఒక సిక్స్ రెండు బౌండరీలతో 17 పరుగులు సాధించి



జట్టు విజయానికి దోహదపడ్డారు. సింగరేణి జట్టు మరింత వేగాన్ని పెంచుకొని గురువారం జరగబోయే మ్యాచ్లో విజయాన్ని సాధిస్తే ఈ జట్టు టేబుల్ టాపర్గా నిలిచి సెమీఫైనల్స్ కి చేరుకుంటుంది. రాంచీలో జరుగుతున్న ఈ టోర్నమెంట్లో దేశవ్యాప్తంగా మొత్తం 10 జట్లు తలపడుతున్నాయి. టేబుల్ "ఏ పూల్"లో ఎన్సీఎల్ బీసీసీఎల్ సీఎంపిడిఐ ఉండగా, "బీ పూల్"లో డబ్ల్యూసిఎల్ ఈసీఎల్ ఎంసీఎల్ జట్లు, "సి పూల్"లో ఎస్. సీ.సీ.ఎల్ ఎస్ఈసీఎల్ ఎస్.ఈ.సీ.ఎల్ సిఐఎల్ జట్లు ఉన్నాయి. ప్రస్తుతం లీగ్ మ్యాచ్లు కొనసాగుతున్నాయి.

# కార్మికుల సమస్యలపై జిఎంను కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు

**రుద్రంపూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం. శాలెం రాజును ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కలిసి మెమోరాండం అందజేశారు. ముఖ్యంగా కొత్తగూడెం ఏరియాలో అండర్ గ్రౌండ్ లో చేయుచున్న జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా త్వరగా ఏరియాలో 150 నుండి 200 వరకు సర్ఫేస్లో వచ్చే విధంగా చూడాలి, కొత్తగూడెం ఏరియాలోని రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు ఖాళీ చేసిన క్వార్టర్లలో రేకులు మరియు డోర్లు తీయుచున్నారు, వాటిని తీయకుండా చూడాల, కొత్తగూడెం ఏరియాలోని, రామవరం నందు బ్యాంకు సౌకర్యం, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి. సింగరేణి సంస్థ నందు పనిచేయుచున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ అయిన రోజునే వారికి వచ్చే అన్ని బెనిఫిట్స్ ఇచ్చే విధంగా చూడాలి,వివిధ ఏరియాలకు డిప్యూటేషన్ మీద వెళ్లిన ఆపరేటర్లు, టెక్నీషియన్స్, తదితర డెసిగ్నేషన్ ఉద్యోగులను వెంటనే వి.కే.సి.ఎం, కు తీసుకువచ్చే ఏర్పాటు చేయాలి, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ తక్కువగా ఉన్నందున ఉద్యోగులను భర్తీ చేయాలి, కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్షాప్ నందు జూనియర్ అసిస్టెంట్ ( క్లర్క్) ఒక్కరే ఉండడం వల్ల స్టోర్స్, మ్యాన్ వే ఆఫీస్ వర్క్స్, చేయడం ఇబ్బందికరంగా ఉంద, ఉద్యోగులకు రావలసిన ఇంక్రిమెంట్స్, బెనిఫిట్స్, రిటైర్డ్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్



రావడానికి ఇబ్బందికరంగా ఉంది కావున ఇద్దరు క్లర్కులను ఏర్పాటు చేయగలరు,ఏరియా వర్క్ షాప్ నందు క్యాంటీన్ బిల్డింగ్ లేకపోవడంతో ఉద్యోగులకు అసౌకర్యంగా ఉంది కావున త్వరగా క్యాంటీన్ బిల్డింగ్ ఏర్పాటు చేయాలి, కార్మికులకు ఖాళీగా ఉన్న ప్లేస్లలో ప్రమోషన్ ఇచ్చే విధంగా చూడాలి. ప్రమోషన్ రావలసిన కార్మికులకు త్వరగా ఇచ్చే విధంగా చూడాలి, పైన తెలిపిన సమస్యలను జి.ఎం సానుకూలంగా స్పందించి త్వరగా పరిష్కరిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బూటిక రాజేశ్వరరావు, తీగల క్రాంతి కుమార్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపి కుమారస్వామి, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కె నటరాజ్, మల్లికార్జునరావు, పి నాగేశ్వరరావు, భాను కమల్, కిషోర్ , రవీందర్సెంట్రల్ మెంబర్స్ మరియు బ్రాంచ్ కమిటీ మెంబర్స్ ఎం కొమురయ్య, పోశం శ్రీనివాస్, జల్లి కిరణ్, శ్రీనివాస్, కలవాల శ్రీనివాస్, డి. శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, కట్ట నరసింహారావు, కే కుమార్, గులం గౌస్, పూర్ణ, వినయ్, ఎర్రబల్లి ఈశ్వర్, నాయకులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# స్తోమత గల ప్రతి ముస్లిం తప్పక ఫిత్ర దానం చెయ్యాలి

– రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు అమీర్ ఖాద్రి రైల్వే మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని నయీమ్ ఖురేషి పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నయీమ్ ఖురేషి , ఏ డబ్లు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి మాట్లాడుతు... ఇస్లాం లో జాకాత్ అనంతరం ఫిట్రా ప్రతి స్తోమత కల్గిన ముస్లిం వ్యక్తి రంజాన్ పండుగ నమాజు కు ముందు ఫిత్ర దానం నిరుపేద వారికి చెయ్యాలని దీనికై అంజూమ్ వెల్ఫేర్ సొసైటీ ఒక్క ఫిత్ర అనగా రు.120 గ నిశ్చాయించడం జరిగిందని తెలుపుతు జిల్లా ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.




# హార్టికల్చర్ ద్వారా ఫార్మ్ పాండ్‌నకు 50శాతం సబ్సిడీ

– జిల్లా ఉద్యానవన అధికారి జంగా కిషోర్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో నీటి సంరక్షణను ప్రోత్సహించడం, వర్షపు నీటిని నిల్వ చేయడం, తోట పంటల స్థిరమైన దిగుబడిని పెంపొందించేందుకు హార్టికల్చర్ శాఖ ద్వారా రైతులకు ఫార్మ్ పాండ్స్ నిర్మాణానికి సబ్సిడీ అందజేయబడుతున్నదని జిల్లా ఉద్యానవన అధికారి జంగా కిషోర్ అన్నారు. ఈ పథకం కింద 20 మీటర్లు శ్రీ 20 మీటర్లు శ్రీ 3 మీటర్ల పరిమాణం గల ఫార్మ్ పాండ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఒక్క ఫార్మ్ పాండ్ నిర్మాణానికి మొత్తం అంచనా వ్యయం రూ.1,90,000 కాగా, ప్రభుత్వం నుండి 50 శాతం సబ్సిడీగా రూ.90,000 వరకు ఆర్థిక సహాయం మంజూరు చేయబడుతుందన్నారు. మిగతా మొత్తాన్ని రైతు భాగస్వామ్యంగా భరించాలని, ఫార్మ్ పాండ్స్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి ఎండకాలంలో తోట పంటలకు అవసరమైన నీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా నీటి కొరత సమస్య తగ్గి పంటల ఉత్పాదకత పెరుగుతుంది మరియు భూగర్భ జలాల స్థాయి మెరుగుపడుతుందన్నారు. స్వంత వ్యవసాయ భూమి కలిగిన రైతులు, తోట పంటలు సాగు చేస్తున్న లేదా సాగు చేయదలచిన రైతులు, సంబంధిత భూ పత్రాలు, ఆధార్ కార్డు మరియు బ్యాంక్ ఖాతా వివరాలు కలిగి ఉండాలని, వారు మాత్రమే అర్హులని అన్నారు. అర్హత గల రైతులు తమ సమీప హార్టికల్చర్ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, భూ పత్రాలు (పట్టాదారు పాస్బుక్), బ్యాంక్ పాస్బుక్ కాపీ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాలన్నారు. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఫార్మ్ పాండ్స్ నిర్మాణం ద్వారా నీటి వనరులను సమర్థంగా వినియోగించి తోట పంటల దిగుబడి మరియు ఆదాయాన్ని పెంచుకోవాలని ఉద్యాన శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# లిథియం మైనింగ్‌లో భాగస్వామ్యానికి...

– సింగరేణికి ఆహ్వానం పలికిన బ్రెజిల్ దేశ అధికారులు...

– సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతిని కలిసిన ప్రతినిధులు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

తాము చేపట్టిన లిథియం మైనింగ్ లో సింగరేణి సంస్థ భాగస్వామిగా చేరాలని కోరుతూ బ్రెజిల్ దేశానికి చెందిన ప్రముఖ సి.బి.ఎల్ సంస్థ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతిని కలిసి వివరాలను తెలియజేసింది. సి.బి.ఎల్ (కంపాన్హియా బ్రసిలీరా డి లిటియో) బోర్డు డైరెక్టర్ డేనియల్ లెమే, సి.బి.ఎల్ సీఈవో వినీసియస్ అల్వారెంగా తమ కంపెనీ వివరాలను తెలియజేశారు. బ్రెజిల్ దేశంలో ఇప్పటికే తాము లిథియం మైనింగ్ చేపట్టామని, సింగరేణి సంస్థ కీలక ఖనిజాల పట్ల ఆసక్తితో ఉన్న నేపథ్యంలో తమ కంపెనీలో భాగస్వామిగా చేరినట్లయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు వివరించారు. తాము సింగరేణి తో పాటు దేశంలోని ప్రముఖ కంపెనీలను కూడా సంప్రదిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేడు ప్రపంచంలో లిథియం కీలక ఖనిజానికి ఉన్న ప్రాధాన్యత, వ్యాపార కోణంలో ఉన్న లాభదాయకత గురించి వివరించారు. సింగరేణి సంస్థకు సంబంధించిన వివరాలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్స్ గౌతమ్ పోట్రు వివరించారు. బ్రెజిల్ దేశంలో కీలక ఖనిజ అవకాశాలను, లాభదాయకత తదితర అంశాలను తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని సింగరేణి ఉన్నతాధికారులు పేర్కొన్నారు.



# సమస్యల పరిష్కారానికి వాట్సాప్ చాట్ బాట్

**- ఎన్పీడీసియల్ ఎస్ఈ మహేందర్ వెల్లడి**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

విద్యుత్ సమస్యల పరిష్కారానికి వాట్సాప్ చాట్ బాట్ ఏర్పాటు చేశామని, వినియోగదారుల ముంగిటకే విద్యుత్ సేవలు 7901628348 నంబర్‌కు ఖిహాయ్ఖి అని పంపితే చాలు, విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ అత్యాధునిక సాంకేతికతను వినియోగదారుల ముంగిట్లోకి తెచ్చిందని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కల మహెందర్ తెలిపారు. వినియోగదారులు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ మొబైల్ నుండే వాట్సాప్ చాట్ బాట్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

**- ఫిర్యాదు నమోదు చేసే విధానం:**

వినియోగదారులు తమ మొబైల్ నుండి 7901628348 నంబరుకు వాట్సాప్‌లో ˇహాయ్ˇ అని మెసేజ్ పంపాలి. వెంటనే ˇహాయ్.. ఎన్పీడీసీఎల్ కాల్ సెంటర్ కు స్వాగతంˇ అనే సందేశంతో పాటు రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ అనే ఆప్షన్లు వస్తాయి. రిజిస్టర్ కంప్లైంట్ ఎంచుకున్నాక, మీ విద్యుత్ కనెక్షన్ (యూనిక్యూ సర్వీస్ నెంబర్) వివరాలతో లేదా వివరాలు లేకుండా కూడా ఫిర్యాదు చేయవచ్చు. సర్వీస్ నంబర్ నమోదు చేయగానే వినియోగదారుని వివరాలు కనిపిస్తాయి. వాటిని నిర్ధారించాక (ఓకే చేశాక), మెనూలో సమస్య రకాన్ని ఎంచుకోవాలి.

**- త్వరితగతిన పరిష్కారం, పారదర్శకత:**

ఫిర్యాదు నమోదు కాగానే ఒక కంప్లైంట్ ఐడి జనరేట్ అవుతుంది. ఈ సమాచారం వెంటనే సంబంధిత అధికారికి నివేదించబడుతుంది. ఫిర్యాదు పరిష్కారమయ్యాక వినియోగదారునికి సందేశంతో పాటు ఐవీఆర్ఎస్ ద్వారా కాల్ వస్తుందని ఎస్ఈ వివరించారు. ఒకవేళ పరిష్కారంపై సంతృప్తి చెందకపోతే, తిరిగి ఫిర్యాదును రీఓపెన్ చేసే అవకాశం లేదా ఫీడ్ బ్యాక్ ఇచ్చే సౌకర్యం కూడా కల్పించామన్నారు.

**- అదనపు సమాచారం:**

వినియోగదారులు ఎన్పిడిసిఎల్ అధికారిక వెబ్ సైట్ లోని వాట్సాప్ ఐకాన్ క్లిక్ చేసి కూడా ఈ సేవలు పొందవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 1912 ను కూడా సంప్రదించవచ్చని ఆయన కోరారు. సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన సేవలు అందించడమే సంస్థ లక్ష్యమని సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేశారు.

# ఉపాధి పనుల్లో చేతివాటం...

**- గ్రామ సభకు డుమ్మా కొట్టిన టీఏ అనిల్...**

**- ఉపాధి హామీల మేట్లదే కీలక పాత్ర**

**- గత సెక్రటరీ, అధికారుల అండదండలతో గోల్మాల్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**



ఉపాధి పనులు లేక పట్టణాలకు గ్రామీణ ప్రాంత ప్రజలు వలస వెళ్లకుండా ఉండేందుకు స్థానికంగానే వారికి ఉపాధి కల్పిస్తూ వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. వ్యవసాయ సీజన్ ముగిసిన తర్వాత వేసవికాలంలో ఈ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభిస్తారు. అయితే ఉపాధి హామీ పనులు ఏ కొలతలతో చేయాలి ఎంత పని చేస్తే ప్రభుత్వం చెప్పిన విధంగా కూలి పడుతుంది అని చూపించేందుకు టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వం నియమించింది అయితే సదరు సిబ్బంది చేతివాట ప్రదర్శిస్తూ ఉపాధి పనులను సైతం గోల్మాల్ గందరగోళం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు వినిపిస్తున్నాయి సదరుల అసమర్థతతో ఉపాధి హామీ మెట్లే కీలక పాత్ర పోషిస్తూ వారు చెప్పినట్లు సదరు అధికారులు నడుస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.

**- ఉపాధి గ్రామ సభకు డుమ్మా కొట్టిన టీఏ..**

రుద్రంపూర్ పంచాయతీ ఆవరణలో ఉపాధి హామీపై బుధవారం గ్రామసభ జరిగింది అయితే రుద్రంపూర్ పంచాయతీ కి సంబంధించి ఉపాధి హామీ పనులు చేయించే టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ ఈ గ్రామ సభకు దుమ కొట్టడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలపై చర్చించేందుకు అదేవిధంగా గత ఏడాది ఉపాధి హామీ పనులు ఏ మేరకు జరిగాయి ప్రతి ఒక్కరికి కూలి డబ్బులు పడ్డాయా లేదా జాబితాలో ఉన్న వారు పనులు చేశారా లేదా... మస్టర్ కాపీలో కొట్టివేతలు ఎందుకు ఉన్నాయి అనే విషయాలపై చర్చించేందుకు కచ్చితంగా హాజరు కావలసిన టి ఏ మాత్రం గ్రామ సభకు రాకుండా తప్పించుకున్నారని ఆరోపణలు లేకపోలేదు గతంలో జరిగిన అవినీతి అక్రమాలను కచ్చితంగా లేవనెత్తి ఎత్తిచూపుతారని కారణంతోనే సదరుటియే డుమ్మా కొట్టినట్లు పలువురు





చర్చించుకుంటున్నారు.

**- సర్పంచ్ ఫోన్ చేసిన రెస్పాండ్ కానీ గత సెక్రటరీ...**

రుద్రంపూర్ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉపాధిహామీ గ్రామ సభలో గతంలో జరిగిన ఉపాధి హామీ పనుల ఆవకతవకలపై రుద్రంపూర్ పంచాయతీలో గతంలో పనిచేసిన కార్యదర్శి చెన్నకేశవులు సంప్రదించేందుకు సర్పంచ్ కేస్లీ ఫోన్ చేశారు. అయితే సదరు సెక్రటరీ ఫోన్ కి రెస్పాండ్ కాకుండా ఎన్నిసార్లు చేసినా సమాధానం ఇవ్వకుండా ఉండటంపై వారి అనుమానాలు మరింత బలపడ్డాయి గతంలో పనిచేసిన సెక్రటరీ అక్రమాలకు పాల్పడ్డారని అందుకొని ఉపాధి హామీ పనుల్లో అసలు పనులు జరగకపోయినా పేమెంట్లు చేశారంటూ పలువురు విషయాన్ని లేవనెత్తడంతో గ్రామసభలో గందరగోళం నెలకొంది.

**- మేట్లదే కీలక పాత్ర**

ఉపాధి హామీ పనుల్లో అవినీతి అక్రమాలు జరగడానికి మెట్ల కీలక పాత్ర అంటూ పలువురు ఆరోపిస్తున్నారు ఫీల్డ్ అసిస్టెంట్లు దొల్లతనంగా వ్యవహరించి మీట్లపైనే వదిలి వేయడంతో వారు చూపించిన మార్కింగ్ లోనే పనులు చేస్తూ ఎవరైనా అధికారులు వస్తే వారి మాటలను సైతం లెక్కచేయకుండా తాము అనుకున్నట్లే పనులు చేయిస్తున్నారంటూ కూలీలు ఆరోపిస్తున్నారు స్వయాన డిఆర్డిఒ చెప్పినా కానీ కిందిస్థాయి సిబ్బంది పట్టించుకోవడంలేదని కూలీల వద్ద నుంచి మనిషికి ఎంత చొప్పున డబ్బులు వసూలు చేసి మీట్లే టి ఏ లకు ఇస్తున్నారని, అందుకే సదరుడిఏ ఈ విషయాలన్నీ అడుగుతారని ఈ గ్రామ సభకు డుమ్మా కొట్టినట్లు పలువురు చెప్పుకుంటున్నారు.

**- ఉపాధి కూలీలకు పనిముట్లు అందజేత**

ఉపాధి గ్రామసభ సందర్భంగా సర్పంచ్ కేస్లీ, ఉపసర్పంచ్ తోటరాజు చేతుల మీదుగా ఉపాధి హామీ పనులు చేసే గ్రూపులకు గడ్డపార పారలు ప్లాస్టిక్లను పంపిణీ చేశారు ఉపాధి హామీ పనులను జాగ్రత్తగా చేసుకోవాలని అధికారుల సూచనల మేరకు ఏ రోజు పని ఆరోజు ముగించుకుంటే ప్రభుత్వం చెప్పినట్లు కచ్చితంగా అందుతాయిని వారు సూచించారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు షేక్ హసీనా, సలిగంటి నవీన్, శ్రీనివాస్ ఆరెల్లి పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అవసరం...

**- డయల్ 100నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించాలి...**

**- ఫిర్యాదు చేసిన బాధితులకు అండగా నిలబడాలి**

**- ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి**

**- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**




జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్లో బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతీ కేసులో ఖిక్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ఖి ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిరక్ష ్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిఅరైవ్అలైవ్2026ఖి రెండో విడతలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఫుట్‌పాత్‌లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి**

**- ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, నగరంలో ఆధునిక మౌలిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. నగరంలోని 2వ డివిజన్ బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..నగరంలో ముఖ్యమైన ప్రాంతాలలో ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఫుట్‌పాత్‌ల నడక ద్వారా ప్రజల రోడ్డు భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు



అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. నగరంలో తొలిసారిగా వినూత్నంగా టైల్స్ తో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంచి అకృతితో ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉండేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిరక్ష ్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఇంజనీర్ లీలా మోహన్ జీవితం ఆదర్శం

**- ప్రజల పక్షాన పనిచేసే వాళ్ళు ఎప్పటికిచిరస్మరనీయులే**

**- వర్ధంతి సభలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**- అనాధాలకు అన్నదానం చేసి ఔదార్యం చాటుకున్న స్నేహితులు**

**ఖమ్మం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



ఖమ్మం ప్రజల పక్షాన నిలబడి పని చేసే వాళ్ళు భౌతికంగా లేకపోయినా సమాజంలో చీరస్మరనీయులుగా నిలిచి పోతారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు కొనియాడారు. ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో బుధవారం జరిగిన పంచాయతీ రాజ్ ఇంజినీర్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు మురారీ లీలా మోహన్ వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లీలా మోహన్ మిత్ర బృందం సభ్యులైనా సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ, లీలా మోహన్ ఇంజనీర్ గా ప్రజలకు సేవలు అందిస్తూనే మరోవైపు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేయుటనిచ్చేవారని కొనియాడారు. ఎంత కాలం జీవించమన్నది కాదని, ఎలా జీవించమన్నదే ముఖ్యమని ఆయన అన్నారు. చిన్న వయసులోనే లీలా మోహన్ మనకు దూరం ఐనప్పటికీ, ఆయన సేవలు కొనసాగించడం ద్వారా... ఆయన ఆశయాలు నెరసెర్చివాళ్ళ మవుతామవని హితవు పలికారు. రెండు దశాబ్దాల క్రితం ఆయన స్వర్గీయులు ఐనప్పటికీ, లీలా మోహన్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో పేద వర్గాల అభ్యున్నతి కోసం పని చేయడం ద్వారానే మన జీవిత లక్ష ్యం నెరవేరుతోందని, అలాంటి కోవకు చెందిన లీలా మోహన్ చీరస్మరనీయుడని పేర్కొన్నారు ఈసందర్భంగా ప్రముఖ శ్రీకవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ మాట్లాడుతూ, లీలా మోహన్ వలె, వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూనే...తన చుట్టూ ఉన్న సమాజానికి ఉపయోగపడుతూ, మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముందుగా లీలా మోహన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనాధలకు అన్నదానం చేశారుఈ కార్యక్రమంలో రిటైర్ ఇంజనీర్ తెనాలి సుబ్బారావు, కార్పొరేటర్ నాగుల్ మీరా, అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు బొల్లం శ్రీనివాస్, కనకం సైదులు, వెన్నబోయిన సాంబశివరావు, జి.ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజినీకాంత్, బి.ఉదయ్, వనం నాగయ్య, మందటి వెంకట రమణ, మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, బందారి శేఖర్, పెరబోయిన తిరుపతి రావు, జర్నలిస్టులు మెట్రో వెంకటరెడ్డి, రేపాక యాదగిరి, వానకాళ్ళరావు, ఉల్లోజు రమేష్, అప్పారావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కూరపాటి నరేష్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్, మురళి, సంతోష్, రోషి రెడ్డి, జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 17 వేల 667 మంది హాజరు**

**- విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి**

**- ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 25:**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా



కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ ధైర్యం చెప్పారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలి

**- పెన్షనర్ల మరణాలను నిలువరించండి**

**- ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య**

**ప్రభాతవార్త, ఖమ్మం టౌన్ :**

గత ఇరవై మూడు నెలలుగా ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించటం ద్వారా పెన్షనర్ల మరణాలను నిలువరింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై ఎస్జిపిఏటి ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న మూడవరోజు దీక్షా శిబిరాన్ని పరిశపుల్లయ్య ప్రారంభించారు. ఖమ్మం జిల్లా లో ప్రారంభమైన పెన్షనర్ల ఉద్యమం రాష్ట్ర వ్యాపితంగా రోజు రోజుకి బలోపేతమోతున్నదని, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పెన్షనర్ల ఉద్యమానికి మద్దతు ఇస్తున్నాయని పాలకులు గమనించాలని ఎస్జిపిఏటి నేత పరిశ పుల్లయ్య కోరారు. రానున్న వార్షిక బడ్జెట్ లో పెన్షనర్ల బకాయిలకోసం ఇరవై వేల కోట్లు కేటాయించాలని, ప్రతి నెలా ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిల చెల్లింపులకై నెలకు ఐదువందల కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)కోరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. అదేవిధంగా పెన్షనర్లకు డిఆర్ బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని, వెల్ నెస్ సెంటర్లలో వైద్య సేవలు మెరుగు పరచాలని, మార్కెట్ కమిటీ పెన్షనర్లకు, గ్రంధాలయ పెన్షనర్లకు ట్రెజరి ద్వారా పెన్షన్లు చెల్లించాలని, మూడున్నర లక్షల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేటు ఏర్పాటు చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పేరును ఎంప్లాయిస్ పెన్షనర్స్ హెల్త్ స్కీమ్( ఇపిహెచ్ ఎస్)గామార్చి పెన్షనర్ల



సంఘాల నుండి ఆరుగురికి ప్రాతినిధ్యం కల్పించాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రానున్న కాలంలో పెన్షనర్లు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సంసిద్ధంకావాలని పుల్లయ్య కోరారు. ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం, పోలీసు అధికారులు సంఘం నాయకులు ఆర్ రాధాకృష్ణ మూర్తి, వెంకటనారాయణ, టిపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వెంగళరావు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కెకరీం, విశ్రాంత ట్రెజరి అధికారి ఫణిరాజకుమార్ దీక్షాశిబిరాన్ని సందర్శించి పెన్షనర్ల దీక్షలకు సంఘీభావం తెలిపి, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాయలరవికుమార్, కనపర్తివెంకటేశ్వర్లు, పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండశరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, యంరామారావు, రామకోటేశ్వరావు, విద్యాసాగర్, కనకదుర్గ, ఉషారాణి, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**- మెమొరాండమ్ అందజేత**

పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి గారికి చేసిన ప్రాతినిధ్యం ప్రతిని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజకు ప్రతినిది బృందం అందించింది.

# శ్రీ వేంకటేశుని బ్రహ్మోత్సవాలు

**- పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు**

**- అన్నదానం, ప్రత్యేక పూజలు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు



నిర్వహించారు. శ్రీ వేంకటేశునీ బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ సంప్రదాయాలను పరిరక్షి స్తూ పండుగలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం భక్తులకు అన్నదానం చేయడం ఎంతో అనందంగా ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు , గట్టయ్య , సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, విప్పల సింగారం ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య, కూనవరం ఉపసర్పంచ్ కోటుం మనోజ్ , కూనవరం వార్డు సభ్యులు బర్ల శ్వేతన్ , సుబ్బారెడ్డి , జీవి , జీవరత్నం , సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ఏరియా అధికారులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**- పగిడేరు సర్పంచ్ కుంజా శ్రవణ్ కుమార్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:**

ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలని పగిడేరు సర్పంచ్ కుంజా శ్రావణ్ కుమార్ అన్నారు. ఆయన బుధవారం పగిడేరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఏటీసీ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రభుత్వం యువత కోసం ఏర్పాటు చేస్తున్న అనేక రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యువతకు సూచించారు. అందులో భాగంగానే మణుగూరు ప్రభుత్వ ఐటీఐ లో పిఎంకె వి వై పథకం కింద శిక్షణ ఇవ్వనున్న అసిస్టెంట్ ఎలక్ట్రిషన్, మెకానికల్ మెయింటెనెన్స్ కోర్సులకు మూడు నెలలు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి



అవకాశాలు కల్పిస్తారు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఐటీలలో ఉన్న కోర్సుల్లోనూ జూలై నుంచి అడ్మిషన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. కోర్సులు పూర్తి చేసిన వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి కోర్సుల్లో యువత చేరి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఐటిఐ, ఏటీసీ సిబ్బంది మయ్య శ్రీనివాసరావు, చైతన్య, నూతన శివ కుమార్ పాల్గొన్నారు.

# స్నేహబంధాలకు వేదికగా జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్

**- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:**

పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టులకు క్రికెట్ టోర్నమెంట్ అధికారులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టుల స్నేహ బంధాలకు వారిదిగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. బుధవారం పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నటువంటి జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కి అయన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రికెట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకోని మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం వలన స్నేహ భావాన్ని పెంపొందించడంతోపాటు సానుకూల వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. నిత్యం విధినిర్వహణలో ఎంతో ఒత్తిడిలో ఉండే ప్రభుత్వ



శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వలన మానసికంగా ఉత్సాహంగా ఉంటారని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న జర్నలిస్టులను అభినందించారు. టోర్నమెంట్ నిర్వహనకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు సోడె విజయలక్ష్మి ్మ, నూపా బాపునమ్మ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, పొలిశెట్టి సత్తిబాబు, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, ముక్కు నాసర్ రెడ్డి, కొండేరు రాము, కొండేరు భూషణం, ముక్కు వెంకటేష్ రెడ్డి, కంది సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసిత గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:**

మణుగూరు ఓసీ విస్తరణ భూ నిర్వాసిత గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, భూములు కోల్పోయిన అర్హులందరికీ మెరుగైన ప్యాకేజీ అందించాలని, ప్యాకేజీ అందించడంలో అవినీతి కి తావు లేకుండా నష్టపరిహారం అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన బుధవారం స్థానిక శ్రామీక భవనంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దమ్మక్కపేట గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో బి టి పి ఎస్ బూడిద కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బి టి పి ఎస్ గోడ పక్కన ఉన్న చిక్కుడు గుంట గ్రామంలో విపరీతమైన బూడిద పడుతుందన్నారు. దీని కారణంగా గాలి నీరు కలుషితమై ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు లారీల కారణంగా విపరీతమైన దుమ్ము గ్రామాలపై పడుతుందని వెంటనే నివారించాలన్నారు. సిఎస్ ఆర్ నిధులు బిటిపిఎస్ ప్రభావిత గ్రామాలకు




వినియోగించాలని డిమాండ్ చేశారు. కాలుష్యాన్ని నియంత్రించి పచ్చదనం ఏర్పాటు చేయాలని అధికారుల కోరారు. మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయాలన్నారు విపరీతమైన దుమ్ము కారణంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు కొడిశాల రాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మడి నరసింహారావు దితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ శాఖలు, ప్రజా ప్రతినిధుల ఐక్యతకు జర్నలిస్ట్ క్రీడలే వేదిక

**- జర్నలిస్ట్ కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:**




పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడా ఎమైదానంలో మొక్కను నాటారు. టోర్నమెంట్ లో పాల్గొన్న జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ, సరదాగా అధికారులు భౌలింగ్ చేయగా అయన క్రికెట్ ఆడారు. అనంతరం అయన మాట్లాడుతూ జర్నలిస్టులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీల వలన జర్నలిస్టులు-ప్రభుత్వ యంత్రాంగం మధ్య సత్సంబంధాలు మరింత బలపడతాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు, ప్రభుత్వ అధికారులు రెండు కీలక స్థంభాలుగా పనిచేస్తున్నారని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు పరస్పర అవగాహన, ఐక్యత, స్నేహాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం వివిధ శాఖల జట్లను పరిచయం చేసుకుని మొదటి మ్యాచ్ ని ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు. మండలంలో ఉన్న ఈ క్రీడా మైదానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. క్రీడాకారులను వారి ప్రతిభకు తగ్గ శిక్షణ ఇస్తూ నైపుణ్యాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. క్రీడల పట్ల ఉన్న అభిరుచితో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని క్రీడాకారులకు కావలసిన అన్ని రకాల ప్రోత్సాహం అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పినపాక ఎంపిడీవో వెంకటేశ్వర రావు, ఎస్ఐ సురేష్, గిర్దావర్ శరత్, ఎంఈఓ నాగయ్య, సర్పంచులు సోడే విజయలక్ష్మి ్మ, తోలెం స్వప్న, మద్దెల సమ్మయ్య, వాగబోయిన చందర్రావు, పూణెం వెంకటేశ్, ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సనప భరత్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కట్టా శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్టులు బూరా శంకర్, తోట గంగాధర్, బిల్లా నాగేందర్, ముక్కు మహేష్ రెడ్డి, బొల్లె నరేష్, కొంపెల్లి సంతోష్, ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, బిజెపి మండల అధ్యక్షుడు దూలిపుడి శివప్రసాద్, టిడిపి మండల అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు నిమ్మల వెంకన్న, ఉప సర్పంచులు గంగిరెడ్డి సందీప్ రెడ్డి దాట్ల రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పొనుగోటి చంద్రరావు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ తో జర్నలిస్టులు, ప్రభుత్వ శాఖల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని, భవిష్యత్తులో సైతం ఇలాంటి క్రీడా కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు.



## శ్రీ సువర్చిలసహితా అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**ఇల్లందు అర్బన్ (ఫిబ్రవరి 25) ప్రభాతవార్త :**





సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని శ్రీ సువర్చిలసహితా అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఏరియా జీఎం వి. కృష్ణయ్య దంపతులు, విసోటోజియం డి. రామస్వామి దంపతులు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి దంపతులు, కమిటీ సభ్యుల దంపతులు పాల్గొన్నారు.ముందుగా ఉదయం హోమ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్ట, శివలింగ ప్రతిష్ట, లక్ష్మీ ృదేవి, గణపతి ప్రతిష్ట, నాగపంచమి ప్రతిష్ట, ప్రతిష్టలతో పాటు ఇతర విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిపారు. తరువాత శివకళ్యాణ మహోత్సవంలో దంపతులు పాల్గొని కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనతరం కమిటి వాళ్ళు ఏర్పాటు చేసిన అన్నదాన మహా ప్రసాదంలో భక్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి దర్శనంతో పాటు ఆశీర్వాదాలు పొందారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఇతర మైన్స్ అండ్ డిపార్టుమెంటు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలి

**ఇల్లందు అర్బన్,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ బుధవారం నాడు సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీ.ఎం.ఓ.ఏ.ఐ ఇల్లందు ప్రెసిడెంట్ ఏ.జి.శివ ప్రసాద్ మాట్లాడుతూ. అధికారులకు సంబంధించిన అనేక సమస్యలు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని, యాజమాన్యానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పరిష్కారం కావడం లేదన్నారు. సీ అండ్ ఎండీ బుద్దా ప్రకాష్ జ్యోతి తక్షణమే జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని జి.యం కు లెటర్ ఇవ్వడం జరిగినది. కోల్ ఇండియా అధికారులతో వేతన పెంపుదల అమలు చేయాలని, పీఆర్పీ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఎన్.సి. డబ్ల్యూ. ఏ కార్మికుల పిల్లలు ఐఐటి / ఐఐఎంలో సీటు పొందితే ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తూ ప్రోత్సాహం అందజేస్తుండగా, సింగరేణి అధికారుల పిల్లలకు చేయూతనివ్వడం లేదన్నారు. సింగరేణి అధికారుల పిల్లలు ఐఐటీ /ఐఐఎంలో సీటు పొందితే వారికీ ఈ ఫీజు రీయింబర్స్మెంట్, ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. కోల్ ఇండియా అధికారులతో సమానంగా సెల్ ఫోన్ రీయింబర్స్ మెంట్ టి.ఏ అండ్ డి.ఏ నియమాలు



అన్ని ప్రయోజనాల అందజేయాలని కోరారు. అధికారుల బదిలీలు, ప్రమోషన్ కి సంబంధించిన ఒక పారదర్శక విధానాన్ని రూపొందించాలన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం అధికారుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, జెకె. ఓసీ పి. ఓ. జాకీర్ హుస్సేన్, డి.జి.యం (ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్ డీజియం (సివిల్) రవికుమార్, ఇతర ఉన్నత అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓర్మెన్పై దుర్భాషలాడిన కేఓసి పిఓ

**- పిఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన కార్మికులు**

**టేకులపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

కోయగూడెం ప్రాజెక్టు అధికారి వ్యవహార శైలి రోజురోజుకు వివాదాస్పదంగా మారుతుంది. ఒక వైపు గనిలో బొగ్గు ఉత్పత్తి, రవాణాపై దృష్టి సారించకపోగా మరోవైపు నిర్వాసితుల పట్ల చులకనగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తుంది. కోయగూడెం ఓసి లో వే బ్రిడ్జ్ లో తలచిన సాంకేతిక సమస్యను సకాలంలో గుర్తించని నిరక్ష ్యం కారణంగా సింగరేణి వేలాది టన్నుల బొగ్గును నష్టపోయింది. ఇటీవల కోయగూడెం ఓసి నిర్వాసిత టార్పాలిన్ కార్మికుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేయడంతో విషయం ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టి వరకు వెళ్లింది. ఇది ఇలా ఉండగా తాజా గా మూడు రోజుల క్రితం విధుల్లో ఉన్న ఓ ఓర్మెన్ పట్ల అసభ్యకరంగా దూషించడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం కేఓసీ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట కార్మికులు సుమారు గంటకు పైగా ఆందోళన నిర్వహించారు. ప్రాజెక్టు



అధికారి క్షమాపణ చెప్పాలంటూ ఆందోళన దిగారు. ఆ రోజు ప్రాజెక్ట్ అధికారి లేకపోవడంతో తిరిగి బుధవారం కార్మిక సంఘాల నాయకులు ఓర్మెన్ దూషించిన విషయమై చర్చలు జరిపినట్లు తెలిసింది. బొగ్గు ఉత్పత్తి, రవాణాలో విఫలం కావడంతో పాటుగా వే బ్రిడ్జిలు తలెత్తిన సాంకేతిక తప్పిదాన్ని సకాలంలో గుర్తించడం లో నిరక్ష్యం వహించడంతో పాటుగా విధుల్లో ఉన్న కార్మికుల పట్ల , నిర్వాసిత ఆదివాసీల పట్ల కే ఓ సి పి ఓ అనుసరిస్తున్న వైఖరిపై సర్వాత్ర విమర్శలు వెలుగుతున్నాయి . సింగరేణి సిఎండి కోయగూడెం ప్రాజెక్టు అధికారి పై చర్యలు తీసుకోవాలని కార్మికులు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## వార్త ఎఫెక్ట్

**- మొండికుంట చెరువును పరిశీలించిన రెవెన్యూ అధికారులు**





16 Feb 2026 • Page 11

ఆక్రమణకు గురైన మొండికుంట చెరువు

- ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదు అంటూ వాపోతున్న బాధితులు

టేకులపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

**టేకులపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం కొత్త తండా (జి) గ్రామపంచాయతీ పరిధిలోని మొండికుంట చెరువు ఆక్రమణకు గురైనట్లు పలుమార్లు చెరువు పరిసర ప్రాంత రైతులు టేకులపల్లి తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా నేడు రెవిన్యూ అధికారులు ఆర్ ఐ వారి సిబ్బందితో కలిసి మొండికుంట చెరువు ను పరిశీలించి రైతులతో మాట్లాడారు త్వరితగతిన విచారణ చేపట్టి మాకు న్యాయం చేయగలరని రైతులు వాబోతున్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## గుండాలలో జరిగే ఆదివాసి మహిళా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి..

**ఇల్లందు అర్బన్,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**



ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఇల్లందు మండల కమిటి ఆధ్వర్యంలో 21 పిట్ తిలక్ నగర్ లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ ,ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్య సమితి ఆదివాసి మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం, భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధన ద్వారా స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసా దించ బడ్డాయి, మరోపక్క భారత రాజ్యాంగం ఆడా, మగా సమా నత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ మహిళలను 2 వ తరగతి మనిషిగా చూస్తూ, తల్లి దండ్రులు ఆడ పిల్లలను ప్రాథమిక విద్య వరకు చదివించి చదువు మాన్పి స్తున్నారు. ఏజెన్సీలో నివసిస్తున్న మహిళలు మగవారితో సమానంగా పోడు కొట్టడం, కోతలు కోయడం, మిర్చి తోటల్లో పనికి వెళ్లడం, వ్యవసాయ పని చేయడం అన్ని రకాల పనులను చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీ మహిళలకు తండ్రి సంపాదించిన ఆస్తిపై కొడుకులతో పాటు కూతురుకు హక్కు లేదు, ఏదో కొద్దిగా అర నంగా ఏదో ఒకటి ఇచ్చి చేతులుదులుపు కుంటున్నారు .తండ్రి సంపాదించిన ఆస్తిపై కొడుకులతో పాటు కుమార్తెలకు సమానంగా ఆస్తి పంపకం జరపాలని 1986 సంవత్సరంలో ఎన్టీ రామారావు సవరణలు చేశారు .మహిళలను రక్షించేందుకు ఉద్దేశించిన విప్లవాత్మక మైన చట్ట సవరణలను ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి మహిళలకు వర్తింప చేయ లేక పోతున్నారు. ఆదివాసి మహిళలు సమా నత్వమును కోరడాన్నీ నిరాకరిస్తున్నారు. ఆదివాసి గిరిజన సమాజ వైఖరి మార్చ వలసిన అవసరం ఉన్నదని మహిళ లందరూ ఏజెన్సీ ప్రాంతాల్లో సంఘటితమై మగవారితో సమానంగా ఆదివాసి మహిళలకు కూడా వారసత్వ హక్కు, భూమిపైన సంపాదించు కోవాల్సి నటు వంటి హక్కు ఉన్నది. కాబట్టి ఏజెన్సీ ప్రాంతాలలో మహిళ లందరూ ఐక్యంగా నిలబడి వాళ్ళ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపు నిస్తున్నాం. మార్చి 8, 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మండలం నుండి ప్రతి గ్రామం నుండి ఆదివాసి మహిళలు తండోప తండాలుగా కదిలి వచ్చి మార్చి 8 2026 (ఆదివారం) రోజు గుండాల మండల కేంద్రంలో జరుగు ఆదివాసి మహిళ రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని పిలుపు నిస్తున్నాం . ప్రతి గ్రామము నుండి దొర పటేళ్ళు గ్రామ పెద్దలు యువత కూర్చొని మాట్లాడుకుని స్వతంత్రంగా గదిలోచ్చే విధంగా ప్రోత్సహించాలని పిలుపునిస్తున్నాంఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకుల ధనసరి రామమూర్తి తుడుం దెబ్బరాష్ట్రఉపాధ్యక్షులు,వట్టం కన్నయ్య తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, సూర్ణపాక రామారావు జిల్లా కార్యదర్శి, వర్ష పుల్లయ్య జిల్లా ఉపాధ్యక్షులు, పాయం బాబు ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి, పాయం నారాయణ ఇల్లందు కార్యదర్శి, తాటి స్వాతి మండల నాయకురాలు, వట్టం రమ మండల నాయకులు, గోగ్గల సీతారాములు, వసంత పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**టేకులపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం గంగారం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లచ్చగూడెం గ్రామానికి చెందిన కుర్స రాంబాబు లచ్చగూడెం నుండి ఆళ్లపల్లి బైక్ పై వెళ్తుండగా గంగారం సమీపంలో ఎదురుగా వస్తున్న ఐస్ క్రీమ్ బండి ఒకరినొకరు ఢీకొనగా తీవ్రంగా గాయపడ్డాడు చికిత్స కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు ప్రమాద స్థలాన్ని చేరుకొని బోడు పోలీసులు విచారణ చేపట్టారు రాంబాబుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**
రాబోయే మూడేళ్లలో అశ్వారావుపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అనిస్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు.



బుధవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండలంలో విస్తృతంగా పర్యటించి వినాయకపురం, ఆసుపాక, నందిపాడు,కోయరంగాపురం, గుమ్మడపల్లి, బచ్చువారిగూడెం, నారాయణపురం, గాండ్లగూడెం, అనంతారం, మల్కాయిగూడెం, కేశప్పగూడెం, ఊట్లపల్లి, అశ్వారావుపేట మున్సిపాలిటీ, పాతనారవారిగూడెం, మద్దికొండ గ్రామ పంచాయితీల పరిధిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పూర్తి చేసిన సీసీ రోడ్లను అధికారికంగా ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగా నిర్మించబోయే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు కూడా చేశారు. అదే విధంగా మండలంలోని స్వయం సహాయక సంఘాల కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ
గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు, అన్ని రంగాలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, పంచాయతీరాజ్ డిఇ శ్రీధర్, ఏఈ అక్షిత, ఆర్డబ్ల్యూఎస్ డిఈ సాల్మన్, ఏఈ సతీష్, సర్పంచులు, ఉపసర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చురుకుగా కొనసాగుతున్న సీతారాం ప్రాజెక్టు పనులు

## 16 నెలల్లో పనుల పూర్తికి సన్నాహాలు

**కారేపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**
సీతారామ ప్రాజెక్టు సంబంధించి సింగరేణి మండలంలో చీమలపాడు బాజూ మల్లాయి గూడెం ప్రాంతాల్లో కాలువ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ పనులను 16 నెలల్లో పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గోదావరి జలాల కోసం చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం కాలువ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. 202425 నాటికి ఫేజ్1 పనులను పూర్తి చేసి, పంప్ హౌస్ల ద్వారా ఇప్పటికే కొన్ని ప్రాంతాలకు నీటిని విడుదల చేస్తున్నారు.సింగరేణి మండలంలో చీమలపాడు బాజు మల్లాయి గూడెం పరిసర ప్రాంతాల్లో పదిన్నర కిలోమీటర్ల కాలవ పనులకు సంబంధించి 167 ఎకరాలను రైతుల వద్ద నుండి తీసుకున్నారు. ఈ ప్రాజెక్టులుకోల్పోయిన రైతులకు కాలువ నిర్మాణ పనులకు సుమారు 290 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. ప్రస్తుతం బాజు మల్లయి గూడెం పరిధిలో కిలోమీటర్ మేర ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. కొందరు రైతులు సాగుచేసిన సుబాబులను తొలగించి పనులు ప్రారంభించారు. అయితే కొందరు రైతులు సుబాబుల్ సాగు చేయగా వాటికి సంబంధించి రైతులకు రెండు కోతలకు అయ్యే వ్యయాన్ని చెల్లించినట్లుగా అధికారులు తెలుపుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి సుమారు రెండు ఎకరాల భూమికి సంబంధించి పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తుంది. బాధిత రైతులకు ఆయా భూముల అంచనాలకు అనుగుణంగా బ్యాంక్ అకౌంట్లో జమ చేసి పనులు ప్రారంభించినట్లుగా తెలుస్తుంది. పనులకు సంబంధించి ఇరిగేషన్ ఏఈ రంజిత్ కుమార్ ను వివరణ అడగ్గా నిబంధనలకు అనుగుణంగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. నిర్దేశించిన సమయంలోనే కాలువ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

## ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధ్యం



**దమ్మపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక రైతు వ్యతిరేక చట్టాల రద్దుకై గ్రామస్థాయి నుండే రైతులను వ్యవసాయ కూలీలను కార్మికులను ఐక్యం చేయవలసినతరుణం వచ్చిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాచారం, సీతారాంపురం గ్రామ పంచాయతీల సమన్వయ కమిటీ సమావేశం సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చే లేబర్ కోడ్‌లవల్ల పిఎఫ్ ఈఎసఐ సౌకర్యాలు జీతాలు పెంపు లాంటివి అడిగే హక్కును కార్మికులు కోల్పోతారని అన్నారు. కార్మిక చట్టాలు పునరుద్ధరించాలని లేబర్ కోడ్‌లు ఎత్తివేయాలని, నూతన విత్తన చట్టం విద్యుత్ చట్టం రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే ఉపాది హామి పథకాన్ని చట్టాని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ అధ్యక్ష కార్యదర్శులుగా సునీత, సంధ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, సుజాత, సులోచన,రోజా, కస్తూరి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## మొదటి రోజు 37 మంది గైర్హాజరు



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**
ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగాప్రారంభమయ్యాయి. మొత్తం మూడు కేంద్రాల్లో వికెడివి ఎస్



రాజు జూనియర్ కళాశాల, మైనార్టీ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పరీక్షలు జరిగాయి. కాగా మొత్తం 841 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 804 మంది పరీక్షలు వ్రాసి 37 మంది గైర్హాజరు అయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద సిఐ నాగరాజు పర్యవేక్షణలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.








## మంత్రి తుమ్మలపై బురదజల్లితే సహించం :మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై సోషల్ మీడియా ముసుగులో కొందరు కిరాయి జర్నలిస్టులు చేస్తున్న అసత్య ప్రచారాలను మాజీజడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల అంశాన్ని అడ్డం పెట్టుకుని వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వారిపై పైడి ధ్వజమెత్తారు.కొంతమంది రాజకీయ నాయకుల కనుసన్నల్లో నడుస్తూ వెలుగుమట్ల ప్రాంతంలో పేదలను రెచ్చగొట్టేందుకు వీరికి పేదలపై ఉన్నది ప్రేమ కాదని మండిపడ్డారు.వెలుగుమట్ల భూములకు మంత్రి తుమ్మల కు ఎలాంటి సంబంధం లేదని, కోర్టు తీర్పు, భూదాన్ బోర్డు ఫిర్యాదు మేరకే అక్కడ అధికారులు చర్యలు చేపట్టారని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే,ఏ చిన్న అవినీతి మచ్చ లేని మంత్రి తుమ్మల పై బురద అంటించాలని చూడటం సూర్యునిపై ఉమ్మేయ్యడమేనని ఎద్దేవా చేశారు.

## మంత్రి తుమ్మల విమర్శించే స్థాయి మీది కాదు

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును విమర్శించే స్థాయి మీది కాదని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ అన్నారు. గత పాలకులు గల్లీ లీడర్లుగా ఏర్పడి భూదాన్ భూములను అమ్ముకున్న చరిత్ర మీదని మంత్రి తుమ్మలపై బురద చల్లాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు.

## పేటలో పర్యటించిన అకాడమీ మానటరింగ్ అధికారి



**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**
జిల్లా అకాడమీ మానటరింగ్ అధికారి నాగరాజు శేఖర్ తన బ ందంతో బుధవారం అశ్వారావుపేటలో పర్యటించారు. ముందుగా స్థానిక చిన్నంశెట్టి బజార్‌లో గల ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. అనంతరం భానూదయ సాహిత్య సంస్థ, మండల విద్యాశాఖ అశ్వారావుపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శతాధిక బాల కవి సమ్మేళనంను పరిశీలించారు. మానవీయ విలువలను పెంపొందించడమే కాకుండా సాహిత్యం చైతన్యాన్ని ప్రోది చేస్తుందని విద్యాశాఖ జిల్లామానిటరింగ్ అధికారి అమృతలూరి నాగరాజశేఖర్ అన్నారు. అన్ని భాషలలో కెల్లా తెలుగు భాష అమృతం వలె ఉంటుందని ఆ భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి విద్యార్థులలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కవిసమ్మేళనం 11 ఆవృతాలలో నిర్వహించగా 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, కమ్యూనిటీమొబిలైజేషన్ అధికారి సైదులు, ఎంఇఓ ప్రసాదరావు, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత, షాహీనా బేగం, కొండలరావు, వీరేశ్వరరావు, సూర్యస్కూల్ ప్రిన్సిపాల్ పోతన రాంబాబు, డైరెక్టర్ జాహ్నవి, భానూదయ అధ్యక్షులు సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వ్యవసాయ పనిముట్లపై అవగాహన

**దుగ్గొండి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
రైతులు విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయని మండల వ్యవసాయాధికారి గాజుల శ్యామ్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో బుదవారం వివేకనంద గ్రాడ్యూయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతులకు ఫార్మారిజిస్ట్రేషన్‌పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సబ్సిడీ పనిముట్లపై వివరించారు. పంటలపై ఎరువులను ఎలా పిచికారి చేయాలో తెలిపారు. రైతులు తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు వచ్చే విధంగా చేయాలన్నారు. భూసారం పెంపుకోసం ఆవుపేడ మూత్రం పిచాకారి చేసేనత నాణ్యమైన దిగుబడులు వస్తాయన్నారు.




### ఏన్కూరులో శ్రీ కోదండరామాలయ

# పున:నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం

ఏన్కూరు,ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులో శ్రీ కోదండరామాలయం( శ్రీ సీతారామ చంద్రస్వామి వారి నూతన దేవాలయం పున: నిర్మాణంనకు స్వస్తిశ్రీ చాంద్ర మా నేనా శ్రీ విశ్వావసు నామ సంవత్సర పాలుగుణ మాస శుద్ధ నవమి బుధవా రం ఉదయం గం :10:14 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త..మేష లగ్న పు ష్కరాంశ సుముహూర్తమున వేద పండితుల ఆధ్వర్యంలో శంకుస్థాపన మ హోత్స వం కార్యక్రమం నిర్వహించారు.వేద పండితులు ఇంగువ రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య యాగశాలలో అర్చకులు..ప్ర త్యేక హోమాలు..పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమా న్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.శ్రీ సీతారామచంద్రస్వామి వార్లకు పలువురు దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించా రు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



భక్తి శ్రద్ధ లతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.దీంతో ఆలయ ప్రాంగణమంతా శ్రీ రా మా..రామనామంతో మారు మ్రోగిపోయింది.రామాలయం ప్రాంగణం అం తా ఆధ్యాత్మిక భక్తి భావనతో నిండిపోయాయి.ఈ సందర్భంగా శ్రీ సీతా రా మ చంద్రస్వామి నూతన దేవాలయము నిర్మాణానికి గ్రామ పెద్దలు..దాతలు సహకారం అందించగా..దేవాలయం కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణం త్వ రితగతిన పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.దేవాలయం పూ ర్తయిన తర్వాత భక్తులకు సౌకర్య వంతమైన దర్శనం..అన్నదాన కార్యక్రమా లు..ఆధ్యాత్మిక శిబిరాలు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.శంకు స్థా పన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు.. యువకులు.. మహిళలు పెద్ద ఎ త్తు న పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తి గీతాల తో ప్రాంతం మారుమోగింది .శ్రీ కోదండరామాలయం నిర్మాణం. .గ్రామ అభివృద్ధికి.. సాంస్కృతిక విలువల పరిరక్షణకు దోహదపడుతుందని గ్రామస్థులు ఆ శాభావం వ్యక్తం చేశారు.అనంతరం భక్తులకు పానకం.. పులిహోరం..ప్రసాదా లను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు,గ్రామ ఇతర భక్తు లు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరా ఎసిపి సారంగపాణిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య నాయకులు

వైరా ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



వైరా ఏసిపి సారంగపాణిని వైరా ఆర్యవైశ్య నాయకులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకుపుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, ఆర్య సంఘం జిల్లా నాయకులు గజ్జల కృష్ణమూర్తి , నూకల ప్రసాదరావు, వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లికిరణ్ కుమార్ సెక్రెటరీ కొల్లా రాంబాబు, గజ్జల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాయల వీరన్న

కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాత వార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో రాయల వెంకటేశ్వర్లు (ఆర్.వి) లక్ష్మి దంపతుల కుమార్తెలు కార్తీక,యోగిత, జాస్విత ఓణీల అలంకరణ వేడుకలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాయల వీరన్న బుధవారం హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లు సిహెచ్ శ్రీరాములు,బి. పుల్లయ్య,మాజీ వైస్ ఎంపీపీ ఆర్.భాస్కర్ రావు,ఫీల్డ్ అసిస్టెంట్ బి.రాంబాబు,కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ మాజీ అధ్య క్షులు మల్లెంపాటి శ్రీనివాస రావు,శ్రీ ధర్మశాస్త్ర జిల్లా నా యకులు ఆర్.నరేష్,డి. కృష్ణయ్య,సివిల్ కాంట్రాక్టర్ లు దేరంగుల బ్రహ్మం,రాయల సీతయ్య,డి.రామారావు,తర ణి ఎస్టేట్ ఎండి పరుశురాం, పెనుగొండ వెంకట్రావు, ఇందు ల విడిది ఎండి తదితరులు పాల్గొన్నారు.

## లాల్య తండా పాఠశాలను సందర్శించిన పరిశీలకులు

**అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం అమలు పర్యవేక్షణ**

కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాత వార్త :

కామేపల్లి మండలం లాల్య తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలకుల బృందం బుధవారం సందర్శించారు.జిల్లా కలెక్టర్అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు వారు పాఠశాలను సందర్శించి అన్ని తరగతుల విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యాజ్ఞానం అమలు తీరు తెన్నులను పర్యవేక్షి ంచారు.విద్యార్థుల లో సామర్థ్యాల పెంపుదల కొరకు తెలుగు పరీక్షను నిర్వహించి ఆన్లైన్లో ద్వారా జిల్లా అధికారులకు నివేదికను సమర్పించారు.ఈ సర్వే ప్రక్రియ వరుసగా మూడు రోజులు గణితం, ఆంగ్లం సామర్థ్యాల పై కూడా పరీక్షలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సీతారాం,సహోపాధ్యాయులు వై.నాగేశ్వరరావు,సిఆర్ పి సూరిబాబు పాల్గొన్నారు.



## జనసేన పార్టీకి కార్య కర్తలే బలం

**జనసేన వైరా నియోజకవర్గ నాయకులు,**

**ఏన్కూరు మండల కోఆర్డినేటర్ బొగ్గారపు శివకృష్ణ.**

ఏన్కూరు, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :

జనసేన పార్టీకి కార్యకర్తలే బలమని..వైరా నియోజకవర్గ వర్గ నాయకులు..ఏ న్కూరు మండల కోఆర్డినేటర్ బొగ్గారపు శివకృష్ణ అన్నారు.మండల కేంద్ర మై న ఏనుకూరులో శివకృష్ణ విలేఖరులతో మాట్లాడుతూ..జనసేన పార్టీ చేపట్ట బోయే ఐదో..విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వైరా నియో జకవర్గ జనసేన నాయకులు..కార్యకర్తలు..అభిమానులందరూ విజయవం తం చేయాలని ఆయన కోరారు.ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.గతంలో జనసేన సభ్యత్వం తీసుకున్నవారు కూడా రెన్యు వల్ చేయించుకోవాలని..కొత్తగా సభ్యత్వం తీసుకోవాలనుకునే వారికి ఇదోక మంచి అవకాశమని ఆయన అన్నారు.ఈ సభ్యత్వం వలన కలిగే ప్రయోజ నాలు పార్టీ సభ్యునిగా గుర్తింపు గౌరవం..పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత..పా ర్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి అని ఆయ న అన్నారు.సభ్యత్వం ఉన్న వారికి మాత్రమే నాయకత్వ బాధ్యతలు..నాయ కత్వ ట్రైనింగ్..నాయకులుగా ఎదిగే అవకాశాలు..ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా ద్వారా మీకుటుంబానికి భరోసా అని ఆయన అన్నారు.ఇటీ వల ప్రమాదవశాత్తు మరణించిన మండల పరిధిలోని తూతక్కలింగన్నపేట గ్రామానికి చెందిన కార్యకర్త పసుపులేటి కృష్ణ కుటుంబానికి ప్రమాద భీమా క్రింద ఐదు లక్షల రూపాయలు అందజేసినట్లు ఆయన గుర్తు చేశారు.కార్య కర్తలకు చేయూత నిచ్చే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని ఆయన అన్నారు.జ నసేన పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారని ఆయన అన్నారు.



## రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు

వైరా టౌన్ ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)

వైరా మండల రైతులకు ముఖ్య గమని!వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎస్ఎంఎఎం (సబ్మిషన్ ఆఫ్ అగ్రికల్చరల్ మెకానిజేషన్) పథకం క్రింద వ్యవసాయ పరికరాలు కు ప్రభుత్వం సబ్సిడీ అమలు చేస్తుంది. వైరా మండల రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజుఖాన్ తెలియజేశారు. ఈ స్కీమ్ లో 1)సీడ్ కమ్ ఫెర్టీ డ్రిల్ 032) పవర్ వీడర్ 043) కల్టివేటర్స్ ఎం పి, ఫ్లవ్‌కేజ్ వీల్స్, రోటో పడ్లర్ 564) బ్రష్ కట్టర్ 015) స్ట్రాబెల్లర్ 026) మేజ్ షెల్లర్ 01ఉన్నవి. ఎస్ సి, ఎస్ టి, చిన్న, సన్నకారు రైతులకు 50!! సబ్సిడీ, ఇతరులకు 40!! సబ్సిడీ వర్తిస్తుంది. కావున రైతులు దరఖాస్తు చేసుకునేవారు. ఈ క్రింది జీరాక్స్ లు ..పట్టాదారు పాస్ బుక్ ..ఆధార్ కార్డు ..దరఖాస్తు ఫారం ..పాస్ ఫోటో ..ట్రాక్టర్ పూర్తి పేపర్లు కలిగిన వ్యవసాయ ట్రాక్టర్5 సెట్స్ తీసుకొని రావాలి. దరఖాస్తు చివరి తేదీ 02/03/2026వైరా వ్యవసాయ అధికారి కార్యాలయం నందు ఇవ్వాలి.

## ఎన్ఐఎంఎంఎస్ స్కాలర్ షిప్ సాధించిన గరికపాడు విద్యార్థి కి అభినందనలు

వైరా రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహించే ఎన్ఐఎంఎంఎస్ స్కాలర్ షిప్ ఫలితాలను 2025 2026 సంవత్సరానికి గాను ఈ రోజు వెలువడినవి .ఈ ఎన్ఐఎంఎంఎస్ ఫలితాలలో మా పాఠశాల విద్యార్థి దేవరకొండ యశ్వంత్ (8 వ తరగతి ) ఎంపిక అయినాడు అని తెలియ జేయుటకు సంతోషిస్తున్నాము... అలాగే మన పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ , ఎన్ఐఎంఎంఎస్ కోసం నిత్యం పరితపించే మన జె .యాకోబుసార్ మరియు ఉపాధ్యాయులు ,తోటివిద్యార్థులు,అభినందనలు తెలిపార.అలాగే గ్రామ సర్పంచ్ శ్రీమతి లక్కిరెడ్డి నాగలక్ష్మి , పాఠశాల ఛైర్మన్ గంగాదేవుల తిరుపతమ్మ మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు

## అభివృద్ధి పనులపై చైర్ పర్సన్ కాపా చంద్రకళ సమీక్ష

వైరా టౌన్ ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో డి ఈ నరేష్ రెడ్డి ఏఈ శ్రీ మన్య తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు ,ఏ పనులు ఎంతవరకు వచ్చాయి అనేదానిపై స్పష్టతగా తెలుసుకున్న చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ పనులు వేగవంతంగా సాగాలని ఎక్కడ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారితో తెలిపారు.

# పేదవాడు సొంతింటి కళ ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం...

**- రామ గోవిందాపురం గృహప్రవేశాల్లో ఎమ్మెల్యే..**



**సత్తుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

ఎన్నో సంవత్సరాల నుంచి సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదవాడికి సొంత ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే నెరవేరుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మండలం రామ గోవిందాపురం గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద గాయం రమేష్ భాగ్యలక్ష్మి, జక్కా సురేష్ జ్యోతి ఇల్లు మంజూరు కాగా వారు నిర్మించుకున్న నూతన గృహాలను బుధవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు ఇల్లు లేక ఇరుకు ఇళ్లలో ఎన్నో కుటుంబాలతో ఇబ్బందులు పడుతూ సంవత్సరాలు తరబడి జీవించారని నేడు ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లుచొప్పున మంజూరు చేశారని, నిర్మించుకున్న ప్రతి పేదవానికి 5 లక్షల రూపాయలు ఉచితంగా వారి అకౌంట్లోనేవారికి జమయ్యే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే అన్నారు. జిల్లాలో మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు,మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, గ్రామ సర్పంచ్ మందపాటి మోనిక నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తోట రాజేష్, పలువురు గ్రామస్తులు హాజరయ్యారు.

# డిప్యూటీ సీఎం బట్టి పిఎస్ శర్మ మనవరాలు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క పర్సనల్ సెక్రెటరీ భాస్కర శర్మ మనుమరాలు మేఘన వివాహ వేడుకలు సత్తుపల్లి రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ లు హాజరై నూతన దంపతులను వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ భాష, బొంతు సుమలత వేణు, కొత్తూరు ప్రభాకర్ రావు చల్లగుండ్ల నరసింహారావు తదితరులు హాజరయ్యారు.



# మెరిట్ స్కాలర్షిప్‌లో జిల్లాలోనే కాకర్లపల్లి హైస్కూల్ విద్యార్థులు అగ్రస్థానం

**- మండలంలో 8 పాఠశాలల నుండి 32 మంది విద్యార్థులు ఎంపిక..**



**సత్తుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రతి సంవత్సరం మెరిట్ విద్యార్థులకు ఏడాదికి 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు కల్పించనున్న మెరిట్ స్కాలర్షిప్ పరీక్షల్లో సత్తుపల్లి మండలం కాకర్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిచి ఈ స్కాలర్షిప్ లకు 11 మంది ఎంపిక అయ్యిఈ పాఠశాల పేరు నిలబెట్టారు. సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి ఎన్ రాజేశ్వరరావు బుధవారం మెరిట్ స్కాలర్షిప్ లకు ఎంపికైన పాఠశాలల విద్యార్థుల వివరాలను పత్రికలకు వివరించారు. నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ ఎం ఎమ్ ఎస్) జిల్లా స్థాయిలో ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో మండలంలో కాకర్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిచి 11 మంది ఎంపికయ్యారు. గత ఏడాది నిర్వహించిన పరీక్షల్లో ఈ పాఠశాల విద్యార్థులు జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచారు. స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు పాటు ఏడాదికి ఒక్క విద్యార్థికి రూ 12,000లు చొప్పున ఉన్నత విద్య కోసం ప్రోత్సాహంగా అందించనున్నారు. ఈ పరీక్షలకు మండలంలో కాకర్లపల్లి హైస్కూల్ నుంచి 11 మంది, సత్తుపల్లి గర్ల్స్ హై స్కూల్ నుంచి 6 గురు, తుంబూరు హై స్కూల్ నుంచి నలుగురు, సదా శివుని పాలెం నుండి ఒకరు, రేజర్ల నుంచి ఇద్దరు, సిద్దారం నుండి ముగ్గురు, కిష్టారం నుండి ఒకరు, సత్తుపల్లి హైస్కూల్ నుండి నలుగురు చొప్పున, మొత్తం 32 మంది మండలం నుండి ఎంపికైనట్లు ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు తెలిపారు. విద్యార్థులకు చక్కటి తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులు సత్యనారాయణ, మురళి, రమేష్, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఎంఈఓ రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐలాపురం వెంకయ్య సేవలు మరువలేనివి...

**- వెంకయ్య దశదిన కర్మల్లో పలువురు శాలివాహన నేతలు...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన జాతిపిత ఆజాతశత్రువు, కుమ్మర్ల శాలివాహన ఐక్యత ఉద్యమ నేత, మాజీ శాసనమండలి సభ్యులు కీర్తిశేషులు ఐలాపురం వెంకయ్య మృతి రెండు తెలుగు రాష్ట్రాల్లోని శాలివాహనులకి తీరని లోటని పలువురు శాలివాహన నేతలు వ్యాఖ్యానించారు. స్వర్గీయ ఐలాపురం వెంకయ్య దశదిన కర్మ బుధవారం నిర్వహించగా తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ కార్యాలయం హైదరాబాదులో ఆ సంఘం అధ్యక్షుడు నేదునూరి కనకయ్య అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుమ్మర్ల శాలివాహన సామాజిక వర్గ ఆర్థిక వికాసం కోసం నాటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ద్వారా ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ ఏర్పాటుకు, ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా ఐలాపురం వెంకయ్య ప్రధాన కార్యదర్శిగా స్వర్గీయ మొగిలిచర్ల వీరన్న చేసినా కృషి కుమ్మర సంఘాల చరిత్రలో చిరస్మరణీయమని వెంకయ్య సేవలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నేదునూరి కనకయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి, ఆత్మగౌరవభవన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి అనిల్ కుమార్ , సంగం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లీగల్ అడ్వైజర్ మలికంటి సిద్దయ్య, మలికంటి వెంకయ్య లుకొనియాడారు. ఐలాపురం వెంకయ్య నేతృత్వంలో ఆనాడు నిర్వహించిన సదస్సులు కుమ్మర శాలివాహన సామాజిక వర్గానికి ఎంతో స్ఫూర్తిని నింపాయని కుమ్మర్లో శాలివాహనులు ఎదుర్కొనే సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి కుమ్మర్ల సంక్షేమానికి పలు పథకాల రూపకల్పనకు నాయకత్వం వహించిన దార్శినిక నేత ఐలాపురం వెంకయ్య మరణం తీరని లోటు అని వారు అన్నారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయంలో ఐలాపురం వెంకయ్య మృతికి రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శి, నెమలికొండ ప్రభాకర్, శ్యాంసుందర్, ధరణీధర్, కే శంకర్ ప్రవీణ్, నాంపల్లి శంకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చక్రపు త్రిమూర్తులు, సలహాదారులు తిగుళ్ల యాదగిరి రాష్ట్ర యువత అధ్యక్షులు కాకులారం కృష్ణ, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.




# ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి...

**- సింగరేణిచే రూ.8లక్షలు విలువైన వైద్య పరికరాలు ఎమ్మెల్యేచే పంపిణీ...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వైద్యశాలలకు ఎంతోవిలువైన మందులను సరఫరా చేస్తుందని ఈ మేరకు వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వైద్యులకు సూచించారు. సత్తుపల్లి ఏరియా నూతన ఆసుపత్రికి సింగరేణి సంస్థ 8 లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలను అందించగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద చేతుల మీదుగా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ డాక్టర్ సురేష్ నారాయణ కు బుధవారం అందజేశారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో అధునాతన సౌకర్యాలతో 100 పడకలతో నిర్మించిన నూతన ఏరియా హాస్పిటల్ కి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ రూ8 లక్షల రూపాయల విలువైన మల్టీ పేరా మోనిటర్స్ (ఐసీయూ), లేబర్ డెలివరీ రూమ్ కి సంబంధించినవి, ఆటో క్లెయిమ్స్ ఆక్సిజన్ సిలిండర్ ట్రాలీ, ఆర్థోపెడిక్ పవర్ టెల్ కిట్టు, సెంట్రల్ ఫీజు మెషిన్, ఫోటో థెరపీ యూనిట్స్, నవజాతి శిశు వర్మర్స్, తదితర విలువైన పరికరాలను సింగరేణి ఆధ్వర్యంలో నూతన ఏరియా హాస్పిటల్ కు అందివ్వడం జరిగింది. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఏకైక ఈ హాస్పటల్లో చుట్టుపక్కల గ్రామాల నుంచి వివిధ రకాల రోగులు, ప్రమాదాలు గురైన వారు, తదితరులు వస్తున్న దృష్టియా వైద్యులు అందరూ అందుబాటులో ఉండి సకాలంలో రోగులకు వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్, సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ సురేష్ నారాయణ, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా , బొంతుసుమలత వేణు, ఎమ్మార్వో కుందూరు లక్షి ్మ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, జె.వి.ఆర్, కిష్టారం ప్రాజెక్టు అధికారులు, ఎన్విఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, హాస్పటల్ అభివృద్ధి కమిటీ మొరిశెట్టి సాంబశివరావు, ఫయాజ్, ఐ కుమారి, హాస్పటల్ వైద్యులు డాక్టర్ సాత్విక్ ,డాక్టర్ ఖాసిం, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ వసుమతి డాక్టర్ చాందిని, డాక్టర్ నారాయణమ్మ, డాక్టర్ ప్రేమలత, హాస్పటల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

# మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన టేకులపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని

**పెనుబల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి టేకులపల్లి ఆదర్శ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని అవులూరి నవ్యశ్రీ ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కి ఎంపిక అయింది. ఎంపికైన నవ్యశ్రీకి 8 నుండి డిగ్రీ వరకు సంవత్సరానికి 12,000 స్కాలర్షిప్ అందుకోనుంది. విద్యార్థిని ని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టీ బి రూపస్ అభినందించారు. ప్రోత్సహించిన ఉపాధ్యాయులు కోటయ్య, రాంబాబు, వినోద.లను , ఎంపికైన విద్యార్థిని ని గ్రామస్తులు, పెద్దలు అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరమని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి యం.రాధ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కోనాయిగూడెం గ్రామం నందు ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి యం. రాధ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమికి జీవశక్తి పెరగటంతో పాటు నీటి నిలువలు, మట్టి నాణ్యత మెరుగుపడుతుందని చెప్పారు. అంతేకాక, ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని, పంటకు మంచి గిరాకీ లభిస్తుందని ఆమె తెలిపారు. సేంద్రియ వ్యవసాయానికి జీవ ఎరువులు, వర్మీ కంపోస్టు, గోమూత్రం, ద్రవ జీవామృతం వివిధ రకాలు వాడాలని ఆమె రైతులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త వి.చైతన్య, వ్యవసాయ విస్తరణ అధికారి అవినాష్, రైతులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆశ్రమ నిర్వాహకురాలు మృతి

**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట అమ్మసేవా సదనం ఆశ్రమ నిర్వాహకురాలు కూరపాటి అనసూర్య బుధవారం అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి మరణించారు. పట్టణంలో ఎంతో కాలంగా ఎందరో వ ద్ధులకు ఆశ్రమం కల్పించి వ ద్దాశ్రమంను నడుపుతూ, అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న అనసూయ హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

## అంగన్‌వాడీ భవనం ఏర్పాటు పట్ల ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట పట్టణ పరిధిలోని చిన్నంశెట్టిబజార్‌లో బుధవారం ఎమ్మెల్యేజారె ఆదినారాయణ నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు.విద్యార్థుల సౌకర్యార్థం నూతన భవనం నిర్మించడం పట్ల ఐసిడిఎస్ అధికారులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి, ఎసిడిపిఓ అలేఖ్య, సూపర్‌వైజర్‌లు జాఫియ, పద్మ, వరలక్ష్మి,అంగన్‌వాడీ టీచర్‌లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

**అశ్వారావుపేట రూరల, ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనం నడిపిన ఓ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూన్యాయమూర్తి తీర్పు నిచ్చారు. అశ్వారావుపేట మండలంలో డ్రంక్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని పోలీసులు దమ్మపేట కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి భవాని ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా మరో ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జరీమానా విధించారు.

## నేషనల్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎంఈవో



**కూసుమంచి, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) :**

జాతీయస్థాయిలో అందించే స్కాలర్ షిప్ పథకానికి కూసుమంచి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలనుంచి 8వతరగతి చదువుతున్న, ఆర్థికంగా వెనకబడిన ప్రతిభావంతులైన ఎంపిక పరీక్షలో 5మంది విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి తెలిపారు. బుధవారం ఆయన పాఠశాల ఆవరణలో మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన ఎస్ జశ్వంత్ కుమార్, వీ కిరణ్ కుమార్, బీ ఈశ్వర్, ఓపెన్ కేటగిరి, బీ కుమార్, ఎన్ గౌతమ్ కుమార్ బుధవారం వెలువడిన ఫలితాలలో ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 9వతరగతినుంచి 12వ తరగతివరకు స్కాలర్ షిప్ రానుందని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ఉండాలి.



**కూసుమంచి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) :**

ప్రస్తుత పరిస్థితులలో రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని కూసుమంచి డివిజన్ సహాయ సంచాలకులు సతీష్ సూచించారు. బుధవారం మండలంలోని పాలేరు గ్రామంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెరుగుతుందని, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పై ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరచుకోవాలని, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల నాణ్యమైన ఆహారం లభిస్తుందని, జీవన ఎరువులు వర్మీ కంపోస్ట్ గోమూత్రం పుల్లటి మజ్జిగ బ్రహ్మాస్త్రం ద్రవ జీవామృతం నీమాస్త్రం, దశపర్ణిక వంటి ద్రావణాల తయారీ గురించి రైతులకు తెలియజేశారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

## పెసర పంటను సందర్శించిన అధికారులు



**కూసుమంచి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త) :**

జాతీయ ఆహార భద్రత పథకం కింద సాగుచేసిన పెసర పంటను అధికారులు బుధవారం క్షేత్రసందర్శన చేపట్టినట్లు ఏవో రామడుగు వాణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడీఏ సతీష్ హాజరైనారని తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. పప్పు దినుసుల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య రైతులనుద్దేశించి మాట్లాడుతూ పెసర పంటకు సంబంధించిన చీడపీడల పై అవగాహన కల్పించారు. అనంతరం పెసర పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ బాబా, వంశీకృష్ణ రైతులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి గ్రామ బిజెపి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ ఉద్యోగికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలను ప్రభుత్వం గుర్తించి రాజకీయాలకు అతీతంగా ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు వెంటనే ఇవ్వాలని చెప్పారు. పేదల సమస్యల పరిష్కారం కోసం బిజెపి పార్టీ రాజీలేని పోరాటాలకు సిద్దంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు షేక్. షరీఫుద్దీన్, భువనాసి దుర్గారావు, సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్ష వర్ధన్, కందరబోయిన గోపి, గుండెపొంగు క్రాంతి, జెల్లా సురేష్, పుట్టా సత్యనారాయణ, బ్రహ్మరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ 2025 ఫలితాల్లో అరెగూడెం విద్యార్థుల ప్రభంజనం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

ఎన్ఎంఎంఎస్ 2025 (నేషనల్ మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఎగ్జామినేషన్) ఫలితాల్లో అరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జాతీయ స్థాయి విద్యా ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్ 2025) ఫలితాల్లో అరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చిలకల స్వర్ణ, బోయినపల్లి వినీల ఈ స్కాలర్‌షిప్‌కు పథకం కు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ విద్యార్థినులకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేసే వరకు నాలుగు సంవత్సరాల పాటు నెలకు రూ.1,000 చొప్పున (సంవత్సరానికి రూ.12,000) ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందిస్తుంది. తద్వారా ఒక్కొక్కరికి మొత్తం రూ. 48,000 లబ్ధి చేకూరుతుంది. పేదరికంలో ఉన్నా పట్టుదలతో చదివి, జాతీయ స్థాయి మెరిట్ జాబితాలో నిలవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల విద్యాధికారి బి.చలపతిరావు బుధవారం ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించడం గర్వకారణమని ఆయన చెప్పారు. విద్యార్థుల గెలుపులో కీలక పాత్ర పోషించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎనుమల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు బాసటగా కేటీఆర్..

**- పేదల జీవించే హక్కును కాలరాస్తున్న రేవంత్ సర్కార్..**

**- కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో దమనకాండ....**

**- పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి దుర్మార్గం..**

**- నేడు ఖమ్మానికి కేటీఆర్ రాక ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా**

**బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్**



**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 25 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చు కోవడానికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లే కార్యక్రమానికి తెరలేపిందని బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్సీ తాతా మధు సూదన్ అన్నారు.బుధవారం ఖమ్మం నగరంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు.లగచర్లలో గిరిజన సోదరుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం లాక్కునేందుకు అర్ధరాత్రి పూట పోలీసులను, పారా మిలటరీ బలగాలను పంపి గర్భిణీలు, వృద్ధులని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిది అని అన్నారు.హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారని,రేవంత్ అంకుల్.. మంచి చేస్తారని ఓటు వేస్తే మా ఇళ్లు కూల్చారు" అని చిన్న పిల్లలు ఏడుస్తున్నా ఈ ప్రభుత్వానికి కనీసం జాలి కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఖమ్మం నడిబొడ్డున వెలుగుమట్ల లో జరిగిన ఘటన అత్యంత అమానుషం అన్నారు.భూదాన్ ట్రస్ట్ బోర్డు ద్వారా పట్టాలు పొంది, గత కొంతకాలంగా నివసిస్తున్న 1895 మంది పేద కుటుంబాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని,కోర్టులో స్టేటస్ కో ఆర్డర్ ఉన్నప్పటికీ, వేల సంఖ్యలో పోలీసులను మోహరించి ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టించారని అన్నారు. పత్రికా స్వేచ్ఛను హరించి, మీడియాను కూడా అనుమతించకుండా ఒక ఎన్‌కౌంటర్ సీన్‌ను తలపించే లా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటన్నారు. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రేపు మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం చేరుకోనున్నారని,వెలుగుమట్ల బాధితులను పరామర్శించి, ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని స్వయంగా పరిశీలిస్తారని చెప్పారు. వెలుగుమట్ల బాధితులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని. మానవ హక్కుల ఉల్లంఘనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.రేపటి కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటరని జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని, బాధితులకు అండగా నిలవాలని పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.ఈ మీడియా సమావేశంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు తాతా ప్రసాద్, హనుమంతరావు, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి..

**- మంత్రి తుమ్మలకు ఎలాంటి సంబంధం లేదు..**

**- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు**

**రాయల, పువ్వాళ్ళ, పునుకొల్లు**





**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**

భూదాన్ భూములపై ప్రతిపక్షలు చేస్తున్న ప్రచారంపై రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ లు తీవ్రంగా మండిపడ్డారు.బుధవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం పై తీవ్ర స్థాయిల మండిపడ్డారు..అక్కడ నిజంగా పేదలు ఉంటే ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందని వారు అన్నారు..తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ఎక్కడైనా భూమి కబ్జా చేశారా అని బీఆర్ ఎస్ నాయకుల ను ప్రశ్నించారు.. ఇప్పుడు భూదాన్ భూములను ప్రభుత్వ పరంగా వినియోగిస్తుంది తప్ప ఏ ప్రయివేటు కంపెనీలకో ఒప్ప చెప్పడానికి కాదన్నారు..గత ప్రభుత్వం లో భూదాన్ భూముల ఆక్రమణ దారులను కాళీ చేయించడానికి ప్రయత్నం జరిగిందని..కోర్టు రెవెన్యూ అధికారులకు కాళీ చేయించే హక్కు లేదని తీర్పు ఇచ్చిందని ఆయన చెప్పారు.ఇప్పుడు సీసీఎల్ఏ వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఖాళీ చేయించారని ఆయన తెలిపారు..గతంలో అక్కడ నిర్మాణం చేసుకున్న ఓ పది మంది కోర్ట్ కు వెళ్ళినప్పుడు వారికి స్టే ఇచ్చిందని మిగతా వారికి ఇవ్వలేదని ఆయన అన్నారు.. కొంతమంది వ్యక్తులు దళారీలుగా మారి డబ్బులు తీసుకుని గుడిసెలు వేయించారని వారు మండిపడ్డారు..కోర్టు స్టే ఇచ్చిన 10 ఇళ్లను వదిలేసి మిగతా అక్రమనదారులను కాళీ చేయించడం జరిగిందని చెప్పారు. భూదాన్ భూమి పంచాయతీ ఇప్పటిది కాదని గత ప్రభుత్వం నుంచి ఉందన్నారు.గత ప్రభుత్వం లో ఉన్న మంత్రి కూడా కాళీ చేయించే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు..బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు..మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద బీఆర్ ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని పట్టించుకోవాల్సి న అవసరం తమకు లేదన్నారు..గత ప్రభుత్వం లో జరిగిన ప్రక్రియనే ఇప్పుడు జరుగుతుందన్నారు..ఖమ్మం నియోజకవర్గనికి సంబంధించిన వారు అక్కడ 40 మంది కూడా లేరన్నారు..నిజమైన పేదలను గుర్తించి వారికి తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు..భూదాన్ భూములకు వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ వస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు చెప్తున్నారని వారి మాటలు విని కేటీఆర్ వస్తే అబాసుపాలు అవుతారని వారు అన్నారు. అనంతరం వెలుగుమట్ల భూములలో నివాసం కోల్పోయిన సుమారు 30 కుటుంబాల పేదలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ కు వచ్చి నిజమైన నిరుపేదలకు ప్రభుత్వం తరఫున లబ్ధి చేకూర్చాలని వినతి పత్రం అందజేసినారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారముక్తార్ ,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చలకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, తదితరులు పాల్గొన్నారు..

# నేడు గొల్లగూడెం మదర్సాలో ఖత్మే ఖురాన్ వేడుకల



**ప్రభాతవార్త, ఖమ్మం టౌన్:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగర శివారు గొల్లగూడెంలోని ఇదారా తాలిముల్ ఇస్లాం ట్రస్ట్ లో తొమ్మిది రోజులపాటు జరిగిన ప్రత్యేక తరావిహ్ నమాజులో ఖురాన్ పఠణం పూర్తయిన సందర్భంగా గురువారం మదర్సాలో ఖత్మే ఖురాన్ వేడుక జరుగుతుందని నిర్వాహకులు ముఫ్తి అబ్దుల్ రవుఫ్ ఖాన్ ఖాస్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకను పురస్కరించుకుని గురువారం సాయంత్రం మదర్సా ప్రాంగణంలో ఇఫ్తార్ విందు కూడా జరుగుతుందని, ఈ విందుకు ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులతో పాటు హాజరుకావాలని ఆయన కోరారు. విందు అనంతరం ఖత్మే ఖురాన్ వేడుక, తదుపరి ప్రత్యేక దువా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఖత్మే ఖురాన్ వేడుకను జయప్రదం చేయాలని ముఫ్తి అబ్దుల్ రవూఫ్ ఖాన్ కోరారు.

# అక్రమ ఇసుక దందా

- నాగారం, మొర్రేడు వాగులో అర్ధరాత్రి తవ్వకాలు
- మొర్రేడు వాగు విలవిలలాడుతోంది
- అకమ తవ్వకాలపై చర్యలు ఎప్పుడు....?
- రాత్రి వేళల్లో లారీలు, ట్రాక్టర్లతో వాగులో ఇసుక దోపిడి
- ఫిర్యాదులు చేసినా స్పందన లేని అధికారులు: సర్పంచ్ స్వప్న ఆవేదన
- పర్యావరణానికి ముప్పు
- గ్రామస్తుల ఆగ్రహం
- అక్రమ తవ్వకాలు ఆపకపోతే ఆందోళనకు సిద్ధం.
- మొర్రేడు వాగు కాపాడండి నాగారం గ్రామస్థుల వినతి

**పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం, నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని మొర్రేడు వాగులో అక్రమ ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి.గత కొన్ని రోజులుగా అర్ధరాత్రి వేళల్లో ఇసుక ముఠా స్థానికంగా చేరి భారీ యంత్రాలతో ఇసుకను అక్రమంగా తవ్వి లారీలు,ట్రాక్టర్లలో తరలిస్తున్నట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.ఈ అక్రమ కార్యకలాపాలపై స్థానికులు పలుమార్లు సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ,వారు స్పందించకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు.నాగారం గ్రామ సర్పంచ్ స్వప్న మాట్లాడుతూ,రాత్రి పూట మొర్రేడు వాగు వద్ద భారీ శబ్దంతో యంత్రాలు పనిచేస్తున్నాయని,చీకట్లో ఇసుక లారీలు రాకపోకలు సాగించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు."ఎంతో మంది గ్రామస్తులు కలిసి అధికారులను కలవడానికి ప్రయత్నించాం. ఫోన్లు చేశాం.కానీ ఎవరూ పట్టించుకోలేదు.ఈ తవ్వకాల వల్ల మా వాగు పరిసరాలు దెబ్బతింటున్నాయి.పర్యావరణానికి హాని జరుగుతోంది," అని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో,సర్పంచ్ స్వప్న భద్రాద్రి జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. తక్షణమే జోక్యం చేసుకొని,మొర్రేడు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులంతా కలిసి రాస్తారో, ధర్నా చేయాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.

# పునరావాసం కల్పించి ఖాళీ చేపించాలి

**- మాల మహానాడు డిమాండ్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25;**



గొల్లగూడెం గ్రామ పంచాయతీ లో 30 ఏళ్లుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం సరికాదని ఆ కుటుంబాలకు పునరావాసం కల్పించాలని మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాలువ సంసోన్ జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్ డిమాండ్ చేశారు.గత 30 సంవత్సరాలుగా అనేక పేద కుటుంబాలు నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటూజీవనోపాధి కొనసాగిస్తున్నారని, వారి నివాసాలకు మార్కింగ్ లు ఇచ్చి ఖాళీ చేయాలని నిర్దేశించటం సరికాదని, మార్కింగ్ లు ఇచ్చిన ప్రదేశం ఖాళీ చేస్తే వారి సగం ఇల్లులు ఆ మార్కింగ్ ప్రదేశంలోనే ధ్వంసం అవుతాయని,దశాబ్దాలుగా అక్కడే నివసిస్తున్న ఈ కుటుంబాలు బలహీన వర్గాలకు చెందినవారిని, వారికి ప్రత్యామ్నాయ నివాస సదుపాయాలు లేవని, ఆకస్మికంగా ఖాళీ చేయమని ఆదేశించడం వల్ల వారు నిరాశ్రయులయ్యే పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు.పేదల జీవన హక్కులను పరిరక్షి ంచాలని, పునరావాసం కల్పించకుండా ఖాళీ చేయించడం అన్యాయమని, వెంటనే బాధిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలు లేదా శాశ్వత నివాస సదుపాయం కల్పించాలని డిమాండ్ వారు డిమాండ్ చేశారు.అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని మాల మహానాడు తరపున కోరుతున్నామని లేకపోతే ఈ అంశంపై పెద్దఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని అధికారులను, స్థానిక కర్మాగారం వారిని వారు హెచ్చరించారు.